# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 14-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 253 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నీ పనైపోయింది ఆజామూ

● పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్

ఫామ్ కోల్పోయాడు. భారీ షాట్లు ఆడటం మరిచిపోయినట్టున్నాడు.చిన్నా, చితకా జట్ల మీద కూడా చేతులెత్తేస్తోన్నాడు. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్– అతని వైఫల్యానికి బెస్ట్ ఎగ్జాంపుల్.బంగ్లాదేశ్‌తో రావల్పిండి స్టేడియంలో జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌లో సిరీస్‌లోనూ ఘోరంగా విఫలం అయ్యడు బాబర్ ఆజమ్. ఈ సిరీస్‌లో అతను చేసిన మొత్తం పరుగులు 64 మాత్రమే.

## ఆ రెండు కేసులు సీఐడీకి

ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రెండు ప్రధాన కేసులను సీఐడీకి ఇవ్వాలని నిర్ణయించింది. వైసీపీ హయాంలో చంద్రబాబు నివాసంతో పాటుగా టీడీపీ కార్యాలయం పైన జరిగిన దాడుల కేసుల పైన ప్రస్తుతం విచారణ సాగుతోంది.ఈ రెండు కేసుల తీవ్రత..వాటి వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ రెండు కేసులను సీఐడీకి

## ఆ మరణాలు తెలంగాణ ప్రభుత్వ వైఫల్యమే



సంగారెడ్డి,అక్టోబర్13,(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావు పేట గ్రామంలో కలుషిత నీరు తాగి ఇద్దరు మరణించినట్టు వార్తలు వచ్చాయి. దీనిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో స్పందించారు. సంజీవన్ రావు పేటలో కలుషిత నీటి సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ధ్వజమెత్తారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చికిత్స పొందుతున్న వారికి తగిన సాయం అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్టంలో మరెక్కడా ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో మరే రాష్టం చేయని విధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసిందని కేటీఆర్ వెల్లడించారు. కానీ... కృష్ణా, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్టమంతా తాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును రేవంత్ సర్కారు సరిగా నిర్వహించలేకపోతోందని విమర్శించారు.

# అలయ్ బలయ్ స్ఫూర్తితోనే

# తెలంగాణ జేఏసీ ఏర్పాటు

- నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్
- రాజకీయాలకు సంబంధం లేకుండా నిర్వహిస్తున్నారని సీఎం ప్రశంస
- ఉద్యమంలో అలయ్ బలయ్ కీలకంగా పని చేసిందని వ్యాఖ్య



హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెపుతాం) తెలంగాణ ఉద్యమంలో అలయ్ బలయ్ కీలకంగా పని చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు వేదిక అలయ్ బలయ్ అన్నారు. అలయ్ బలయ్ కార్యక్రమానికి, రాజకీయాలకు సంబంధం లేదన్నారు.తెలంగాణ సంస్కృతిని నలుదిశలా వ్యాపింపచేయడమే అలయ్ బలయ్ ముఖ్య ఉద్దేశమన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేలా బండారు దత్తాత్రేయ కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ సాధనకు అలయ్ బలయ్ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మన రాష్ట్రానికి దసరా అతిపెద్ద పండుగ అని ముఖ్యమంత్రి అన్నారు. దసరా అంటేనే పాలపిట్ట, జమ్మిచెట్టు గుర్తుకు వస్తుందన్నారు. అలాగే అలయ్ బలయ్ అంటే బండారు దత్తాత్రేయ గుర్తుకు వస్తారని ప్రశంసించారు.బండారు దత్తాత్రేయ నుంచి వారసత్వంగా విజయలక్ష్మి కూడా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, మున్ముందు కూడా ఆమె దీనిని దిగ్విజయంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గవర్నర్ దత్తాత్రేయ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ నిర్వహించారు. అలయ్ బలయ్‌కు బండారు విజయలక్ష్మి చైర్మన్‌గా ఉన్నారు. ఆమె అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ సన్మానించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ నేత లక్ష్మణ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మేఘాలయ గవర్నర్లు పాల్గొన్నారు.

## శాసనమండలి చీఫ్ విప్ నియామకం....

## రాజ్యాంగబద్ధంగానే జరిగింది

- మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ కు చెందిన మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారంటూ మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఇవ్వడం రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుందని మండిపడ్డారు. హరీశ్ రావు వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగిందని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన మీదటే శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటారని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హరీశ్ రావు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనుకుంటే కుదరదని స్పష్టం చేశారు. హరీశ్ రావు గతంలో శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు, కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిగా బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు... అప్పుడు జరిగిన సంగతులు ఆయనకు గుర్తు లేవా? అప్పుడు రాజ్యాంగ ఉల్లంఘన జరిగినట్టు అనిపించలేదా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇక అరెకపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని కూడా మంత్రి శ్రీధర్ బాబు సమర్థించుకున్నారు. నిబంధనలను అనుసరించి, సంప్రదాయం ప్రకారమే విపక్ష సభ్యుడికి పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చామని స్పష్టం చేశారు.

## విజయవాడ–హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్



హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెపుతాం) దసరా నవరాత్రులు ముగిశాయి. పండుగ సెలవులకు సొంతూళ్లకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ప్రజలు హైదరాబాద్ తిరుగు పయనమయ్యారు. ఈ నేపథ్యంలో, విజయవాడ–హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వేలాదిగా వాహనాలు రోడ్డెక్కడంతో రహదారి రద్దీగా మారింది. చౌటుప్పల్ నుంచి కొయ్యలగూడెం వరకు వాహనాలు నిదానంగా వెళ్లాల్సి వస్తోంది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరిన పరిస్థితి కనిపిస్తోంది.

## దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం...



ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని హిందూ మహాసముద్రం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయవ్య దిశగా కదిలి నేడు మరింత విస్తరించింది. దీని ప్రభావంతో రేపు (అక్టోబరు 14) దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఇది క్రమేపీ పశ్చిమ వాయవ్య దిశగా ఏపీ దక్షిణ కోస్తా తీరం వైపు పయనించే అవకాశాలున్నాయని ఐఎండీ పేర్కొంది. దీని ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా, ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వివరించింది. ఈ నెల 17న ఉత్తరాంధ్ర, యానాంలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## కొండారెడ్డిపల్లిలో గంటలు క్షణాల్లా గడిచిపోయాయి: సీఎం రేవంత్ రెడ్డి



- ప్రతి ఏటా దసరా రోజున సొంతూరికి రేవంత్ రెడ్డి
- తొలిసారిగా ముఖ్యమంత్రి హెూదాలో కొండారెడ్డిపల్లికి రాక
- అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్తులు
- భావోద్వేగాలకు గురైన రేవంత్ రెడ్డి

కొండారెడ్డిపల్లి,అక్టోబర్13,(నిజం చెపుతాం) ప్రతి ఏటా దసరా పండుగకు రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లికి రావడం ఆనవాయతీగా వస్తోంది. ఈసారి తన సొంతూరికి రేవంత్ రెడ్డి రావడానికి ఓ ప్రత్యేకత ఉంది. తొలిసారిగా ముఖ్యమంత్రి హెూదాలో కొండారెడ్డిపల్లి వచ్చారు. నిన్న ఆయనకు లభించిన స్వాగతం మామూలుగా లేదు. ఊరు ఊరంతా తరలివచ్చిందా అన్నట్టుగా అపూర్వ స్వాగతం పలికారు. తమ ముద్దుబిడ్డపై పూలు చల్లుతూ, నినాదాలు చేస్తూ గ్రామంలోకి తీసుకెళ్లారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి తన సొంతూరులో దసరా సందర్భంగా అనేక ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటన ముగిసిన అనంతరం ఆయన సోషల్ మీడియాలో భావోద్వేగభరితంగా స్పందించారు. గంటలు క్షణాల్లా గడిచిపోయాయి... అనుబంధాలు శాశ్వతమై మిగిలాయి... కొండారెడ్డిపల్లిలో ఈ దసరా నా జీవన ప్రస్థానంలో ఓ ఆత్మీయ అధ్యాయం అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఈ సందర్భంగా తన పర్యటన వీడియోను కూడా పంచుకున్నారు. ఆ వీడియోకు రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' చిత్రంలోని 'రా మచ్చా మచ్చా' సాంగ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ గా రావడం అందరినీ అలరిస్తోంది.

## తెలంగాణలో స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్

- తెలంగాణలో ముగిసిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల కాలపరిమితి
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న నేతలు
- కుల గణన సర్వే తర్వాతనే ఎన్నికలు అంటూ మంత్రి క్లారిటీ



హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెపుతాం) తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు అనే దానిపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో స్థానిక సంస్థల పదవీ కాలం పూర్తి అయ్యింది. 2019 జనవరిలో గ్రామ పంచాయతీలకు, అదే ఏడాది మే నెలలో జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు ఎన్నికలు జరిగాయి. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవీ కాలం పూర్తి కావడంతో, ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ తరుణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ..స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు అనే దానిపై ఒక క్లారిటీ ఇచ్చారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దసరా పండుగ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక సర్వే కోసం జీవో 18ను తీసుకొచ్చామని చెప్పారు. ఈ సర్వే 60 రోజుల పాటు (రెండు నెలలు) కొనసాగుతుందని తెలిపారు. బీసీ కుల గణనను పూర్తిగా సేకరించిన తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు (గ్రామ పంచాయతీ ఎన్నికలు) జరుగుతాయని పేర్కొన్నారు. కుల గణన ప్రక్రియలో రాష్ట్ర ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. కుల గణన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించిందని, 60 రోజుల వ్యవధిలో ప్రతి ఇంటి వివరాలను సేకరించే విధానాన్ని ఖరారు చేసినట్లు వెల్లడించారు. కుల గణనలో ప్రధానంగా అయిదు అంశాలపై (కులాన్ని కూడా కలిపితే ఆరు అంశాలు) దృష్టి పెట్టాలని ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక వెనుకబాటుతనం వంటి అంశాలపై సమగ్రమైన డేటాను సేకరించనుందని చెప్పారు. కులాల ఆధారంగా వివిధ వర్గాల వివరాలను సేకరించడం ద్వారా ప్రతి కుటుంబానికి లభిస్తున్న అవకాశాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకోవడానికి ఈ డేటా ఉపయోగపడుతుందని వివరించారు. కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు అని మంత్రి పొన్నం క్లారిటీ ఇవ్వడంతో రెండు నెలల తర్వాత ఎన్నికలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని భావిస్తున్నారు.

## కామ్రేడ్ మద్దికేల ఓంకార్ 16వ వర్ధంతి సభకు కరపత్ర ఆవిష్కరణ - ప్రస్తుత రాజకీయాలపై మచ్చపురం సభకు పిలుపు




మిర్యాలగూడ అక్టోబర్ 13 (నిజం న్యూస్ ).

ఎం సి పి ఐ (యు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్ట్ ఉద్యమం వేరు తెలంగాణ విప్లవ నాయకుడు కామ్రేడ్ మద్దికేల ఓంకార్ గారి 16వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ ఓంకార్ పోరాట జీవితం గురించి వివరించారు. నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జన్మించి, నైజాం పాలకులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఆయన చేసిన నిర్దాక్షిణ్య పోరాటం తెలంగాణ విమోచన ఉద్యమంలో అమూల్యమైనది అని కొనియాడారు. మట్టయ్య గారు మాట్లాడుతూ, కామ్రేడ్ ఓంకార్ 14వ యేటే ఆంధ్ర మహాసభలో చేరి, గిరిల్లా శిక్షణ పొంది, నైజాం పాలన మరియు భూస్వామ్య శక్తుల పైన తీవ్ర పోరాటం చేశారు. 1984 నుండి తన అమరత్వం వరకు ఎం సి పి ఐ (యు) పార్టీలో ప్రధాన పాత్ర వహించి, పార్టీ నిర్మాణంలో ముందు వరుసలో ఉన్నాడు అని గుర్తుచేశారు. అక్టోబర్ 17వ తేదీన వరంగల్ జిల్లా మచ్చపురం లో కామ్రేడ్ ఓంకార్ గారి స్థూపం వద్ద 'ప్రస్తుత రాజకీయాలు – మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం' అనే అంశంపై నిర్వహించబోయే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పాల్గొనాలని అన్ని జిల్లాల ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ (యు) నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా నాయకులు భరత్, కిరణ్, జ్యోతి, పద్మ, మహేష్, కార్తీక్, సందీప్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవూరలో దుర్గా మాతను దర్శించుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడి పాండురంగారెడి



మిర్యాలగూడ అక్టోబర్ 13 (నిజం న్యూస్)

పెద్దవూర మండల కేంద్రములో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గా మాతను దర్శించుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. పెద్దవూర భవాని యూత్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి ఆశీస్సులతో అందరికీ మంచి జరుగాలని పూజ అనంతరం అభివృద్ధి కోరారు. పూజకు విచ్చేసిన పాండురంగారెడ్డిని భవాని యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, భవాని యూత్ సభ్యులు, గ్రామ యువకులు, గ్రామస్తులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి: మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆనందం



మిర్యాలగూడ అక్టోబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ, బీసీ భవన్ ఆవరణ: బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, బంటు సైదులు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం 42% బీసీలకు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించామని హర్షం వ్యక్తం చేశారు. అలాగే, కులగణన చేపట్టేందుకు జీవో నంబర్ 18 విడుదల చేసినందుకు బీసీ సామాజిక వర్గాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి. జీవో నంబర్ 18 ద్వారా కులగణనకు ఆదేశాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జీఓ నంబర్ 18ను విడుదల చేసింది, ఇందులో 60 రోజుల్లో సమగ్ర కులగణనను ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని పేర్కొంది. ఈ నిర్ణయం బీసీ వర్గాలకు భరోసా కలిగించింది.

ఈ సందర్భంగా మిర్యాలగూడలో నిర్వహించిన సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు సత్యం సార్, రాపోలు పరమేష్, కోళ్ల సైదులు, దాసరాజు, జయరాజు, తోట వెంకటేశ్వర్లు, అమృతం రవి, యాదవ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వర్టూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా నూతన దుస్తువుల పంపిణీ చేసిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ హరి శంకర్ గౌడ్



మోటకొండూరు : అక్టోబరు 13(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని వర్టూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తువుల పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ సుదగాని సత్తమ్మ రాజయ్య గౌడ్, చేతుల మీదుగా గ్రామ పంచాయతీ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సుదాగాని హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ... మా సొంత గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి సూదగాని ఫౌండేషన్ తరపున ప్రతి సంవత్సరం విజయ దశమి రోజు గ్రామ కార్మికులకు దుస్తువులు అందజేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా దుస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి కార్మికుల అందరికీ దుస్తువులను అందజేశాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుదగాని రామదాసు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం, వై.రాజిరెడ్డి,మాధవ రెడ్డి,వై వెంకట్ రెడ్డి,గువ్వ ఎల్లయ్య,తిరుపతి,పల్లె మైసయ్య,కె.అశోక్,కె.నర్సింహ్మలు,పల్లె మహేందర్,పల్లె మైసయ్య,జనగాం బాలయ్య,నోముల రమేష్,కర్రె శ్రీను,కొత్త క్రిష్ణ, గువ్వ మల్లయ్య,పల్లె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో దసరా పండుగ రోజు ఉదయం 8:30లకే తెరిచిన వైన్సులు

### యజమానులు మరియు క్యాషియర్ లపై కేసు నమోదు చేసిన పోలీసులు




చౌటుప్పల్,అక్టోబర్ 13(నిజం చెపుతాం):

గవర్నమెంట్ ఆదేశాలను తుంగలో తొక్కి ఉదయమే వైన్సులు తెరిచిన క్యాషియర్ లు మరియు యాజమాన్యంపై కేసులు నమోదు చేసిన సంఘటన చౌటుప్పల్ లో చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో శనివారం దసరా పండుగ రోజు ఉదయం సుమారు 08:30 గంటలకు పట్టణంలో ఉన్న శ్రీ సాయి వైన్స్,సాయి దుర్గ వైన్స్, ఎస్ వి ఆర్ వైన్స్,ఎస్ వి వైన్స్ లు మొత్తం నాలుగు వైన్స్ షాపుల యజమానులు ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా,షాప్ లను తీయవలసిన సమయానికి కన్న ముందే షాపులు తెరిచి మధ్య%శీ% అమ్ముతుండగా,వారిని పట్టుకుని వచ్చి,అట్టి వైన్స్ షాప్ ల యజమానులు మరియు క్యాషియర్ లపై స్థానిక ఎస్ఐ కే.యాదగిరి కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారాన్నారు.

## శమీ వృక్ష పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు



చౌటుప్పల్ అక్టోబర్ 13(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం కార్యాలయం ఎదురుగా జమ్మి చెట్టుకి "శమీ పూజ"లో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు–సంధ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు ఎండి బాబా షరీఫ్,బండమీది మల్లేష్,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ సైదులు,తాడూరి శిరీష పరమేష్,కామిశెట్టి శైలజ భాస్కర్ మరియు నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,ఊదరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వాదం

### నల్గొండ జిల్లా ధర్వేశిపురంలో వేడుకల జోష్



మిర్యాలగూడ అక్టోబర్ 13 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలోని వేద కన్వెన్షన్ లో నాగార్జునసాగర్ జెన్ కో ఏ.ఈ. పాల్వాయి గౌతం రెడ్డి మరియు రాగసాయి దీపిక ల పుత్రుడు ధ్రువన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, చిన్నారి ధ్రువన్ రెడ్డి ని ఆశీర్వదించారు. వీరివాటితో పాటు ఈ వేడుకలో పలువురు ప్రముఖులు హాజరై వేడుకకు మరింత వైభవాన్ని చేకూర్చారు. ముఖ్యంగా తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ కుంభం ప్రశాంత్ రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, కుంభం శ్రీకాంత్ రెడ్డి, కోడుమూరి నారాయణ రెడ్డి, అబ్దుల్ కరీం, కోడుమూరి లక్ష్మారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం ప్రశాంత్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని ప్రశంసించారు.

పుట్టిన రోజు వేడుకలో చిన్నారిని ఆశీర్వదించిన ప్రతి ఒక్కరు ధ్రువన్ రెడ్డి జీవితంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా దసరా పండుగ వేడుకలు



రాజాపేట,అక్టోబర్13 (నిజంచెపుతాం)

రాజాపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా పండుగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగలు జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరు వాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాల కు చేరుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం జమ్మిఆకులు తీసుకుని ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారం తో దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఆదివారం దుర్గామాత నిమజ్జనంతో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

## ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతిని రద్దుచేయాలి

- పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన స్థానిక ప్రజలు




రామన్నపేట అక్టోబర్ 13 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెంలో గత రెండు సంవత్సరాల క్రితం లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తామని రైతులను నమ్మించి సుమారు 350 ఎకరాలకు పైగా భూములను కొనుగోలు చేసి ఇప్పుడు ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ఈనెల 23 న ప్రజాభిప్రాయ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. రామన్నపేట మండలంలో ఎలాంటి కాలుష్యం లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న తరుణంలో నేడు అదాని అంబుజా సిమెంట్ కంపెనీ నిర్మాణానికి పూనుకున్నందున ఆ కంపెనీ ఏర్పాటును రద్దు చేయాలని రామన్నపేట మండలానికి చెందిన వివిధ గ్రామాల ప్రజలు నకిరేకల్ లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో వినతి పత్రం అందజేశారు.

## దసరా పండుగ,దుర్గామాత నిమజ్జన వేడుకలు



యాదగిరిగుట్ట,అక్టోబర్13(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా పండుగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగలు జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరు వాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాల కు చేరుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం జమ్మిఆకులు తీసుకుని ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారం తో దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఆదివారం దుర్గామాత నిమజ్జనంతో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో డొంకెనా బాలరాజు గౌడ్, గణేష్ గౌడ్,మొలుగు రంజిత్ కుమార్, కొంగరి బాలకృష్ణ,లక్ష్మణ్, బేతి లక్ష్మీనారాయణ,బింగి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి65 పై భారీ ట్రాఫిక్ జామ్




చౌటుప్పల్,అక్టోబర్ 13(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం జాతీయ రహదారి 65పై ఆదివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దసరా పండుగ ముగియడంతో సొంత ఊర్ల నుండి హైదరాబాద్ కు బయలు దేరుతున్న సందర్భం మరియు దానికి తోడు ఆదివారం అవడంతో విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ్లే జాతీయ రహదారి పూర్తిగా ట్రాఫిక్ జామ్ అయింది. చౌటుప్పల్ పోలీసులు చాలా శ్రమపడి ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసి వాహనాలను పంపించారు.

# మిర్యాలగూడ నటుడు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు నంది అవార్డు

**తెలంగాణ ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ఆశీస్సులతో**

మిర్యాలగూడ అక్టోబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: జోష్ ఇండియన్ ఫిల్మ్ %ఽ% బిజినెస్ సంస్థ నిర్వహిస్తున్న నంది అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మిర్యాలగూడ నటుడు మరియు సామాజిక సేవకుడు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు నంది అవార్డు ప్రదానం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.డాక్టర్ మూసా ఆలీ ఖాన్‌ను, తను చేస్తున్న కళా, సాంస్కృతిక మరియు సామాజిక సేవలకు గాను ఈ నంది అవార్డు తో సత్కరించారు. ఈ అవార్డు ను తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళా భరణం కృష్ణ మోహన్, ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, అడ్వకేట్ మరియు సోషల్ వర్కర్ శ్రీమతి బి. రాధికా రావు, మరియు డాక్టర్ శ్రీకటకం భాస్కర్ గుప్త చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మూసా ఆలీ ఖాన్, "కళారంగం మరియు సామాజిక సేవా రంగంలో ఈ అవార్డు నాకు ఎంతో సంతోషం మరియు గర్వంగా ఉంది. ఇప్పటివరకు మూడు నంది అవార్డులు అందుకోవడం మిర్యాలగూడ వాసిగా నా బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలు అందించే దిశగా ఈ అవార్డు నాకు ప్రోత్సాహం ఇస్తుందని" ఆనందం వ్యక్తం చేశారు.విశేషాలు: జోష్ సంస్థ అధినేత సంజోష్ తగరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ అక్టోబర్ 13 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జడ్పీహెచ్ స్కూల్ లో 1988-1989 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు దసరా పండుగ రోజున శ్రీ వెంకటేశ్వర పూర్వ విద్యార్థుల సేవాసమితి 1988-89 బ్యాచ్ అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చిన్ననాటి మిత్రులందరూ కలుసుకోవడం జరిగింది. దసరా పండుగ సందర్భంగా అందరు కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా ఒకరినొకరు పలకరించుకుంటూ వారి పిల్లల చదువుల గూర్చి, కుటుంబం యొక్క ఆర్థిక సమస్యల గురించి గుర్తు చేసుకున్నారు. శ్రీ వెంకటేశ్వర పూర్వ విద్యార్థుల సేవా సమితి ఆధ్వర్యంలో అనేక హెల్త్ క్యాంపులు పెట్టడం జరిగింది తోటి స్నేహితులకు ఆర్థిక సాయం కూడా చేసుకుంటూ హైస్కూల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కూడా అందజేశామన్నారు. మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా 28 సంవత్సరాల నుండి కలుసుకుంటున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ రంగాలలో కూడా రాణిస్తూ ప్రజా సమస్యలపై దృష్టి సాధిస్తూ చిన్ననాటి మిత్రులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిపాముల ప్రభాకర్, గంజి చండీ ప్రసాద్, రాచకొండ పెద్ద కిష్టయ్య, కొండూరు భాస్కర్, పైళ్ళ మహేందర్ రెడ్డి, బొక్క మంగా రెడ్డి, చెరుకు జంగయ్య, దేశబోయిన సూర్యనారాయణ, కే జంగయ్య, మోహన్ రెడ్డి, బందారపు ఆంజనేయులు, పాలోజు రాజయ్య, దొంత స్వామి, ఎమ్మె బాలరాజ్, మార్క భగవంత, కూర రవి, గంజి వెంకటేశం, రాచకొండ చిన్న కిష్టయ్య, గంగాదారి నరసింహ, అబ్దుల్ సాదక్, కూనూరు శ్రీనివాస్, బాశెట్టి శ్రీధర్, కొమురెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శరణ్య ఒరిస్సా దాబా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి




మిర్యాలగూడ అక్టోబర్ 13 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రం, బడాయిగడ్డ గ్రామ పరిధిలో శరణ్య ఒరిస్సా దాబా ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు హాజరై రిబ్బన్ కట్ చేసి దాబాను ప్రారంభించారు. హేమ నాయక్ ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ యంపిటిసి వెంకటయ్య, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, పల్ రెడ్డి లక్ష్మారెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, శాగం కోటిరెడ్డి, పల్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, చామల సురేందర్ రెడ్డి, చామల జయంత్ రెడ్డి, ఇస్రం ప్రశాంత్, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, అబ్దుల్ కరీం, కోడుమూరి సైదిరెడ్డి తదితరులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, నితిన్, లింగాల సైదులు, పల్ రెడ్డి రమణారెడ్డి, పల్ రెడ్డి సదాశివ రెడ్డి, పల్ రెడ్డి నరసింహ రెడ్డి, పల్ రెడ్డి రాంరెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొక్కు చెల్లించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్...

అనపర్తి మండలం రామవరం మూల వీధి రామాలయంలో అనపర్తి శాసనసభ్యుడిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గ ఘన విజయం సాధి%శీ%చిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా టిఎన్టియుసి కార్యదర్శి సత్తి దోసారెడ్డి విజయలక్ష్మి దంపతులు 108 కొబ్బరికాయల మొక్కు మొక్కుకున్నారు.శనివారం ఆ మొక్కును అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆయన సతీమణి మహాలక్ష్మి దంపతులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.





## దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రావణాసురుని వధ కార్యక్రమం

చౌటుప్పల్,అక్టోబర్ 13(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మరియు దసరా పండుగ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రావణాసురుని వధ మరియు నాగుపాము ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,చౌటుప్పల్ సిఐ మన్మధరావు,ఏపీసిఎస్సి చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,ఆర్యవైశ్య సంఘం పెద్దలు మంచికంటి భాస్కర్ గుప్త,సోమారపు సత్తయ్య గుప్త,చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త,నాంపల్లి శ్రీనివాస్ గుప్త,దాచేపల్లి శ్రీనివాస్ గుప్త,స్థానిక ఎస్సైలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ దత్తాత్రేయ నిర్వహించిన అలాయ్ బలాయి కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్సివి అధ్యక్షుడు నర్రి స్వామి కురుమ

చౌటుప్పల్,అక్టోబర్ 13(నిజం చెపుతాం):

హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ హైదరాబాదులోని నాంపల్లిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అలాయ్ బలాయి కార్యక్రమాన్ని దత్తాత్రేయ వారసురాలు బండారు విజయలక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,భువనగిరి చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని కులమతాలకు అతీతంగా ఐక్యం చేస్తూ అలాయ్ బలాయి అనే కార్యక్రమాన్ని బండారు దత్తాత్రేయ చాలా సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారన్నారని,ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అలాయ్ బలాయ్ కార్యక్రమానికి రాష్ట్రంలోని అతిరథ మహారదులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి,కేంద్ర మంత్రులు,అఖిలపక్ష నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక సంఘాల నాయకులు అందరితో కలిసి పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.అలాయ్ బలాయ్ అంటే సోదర భావంతో ఒకరికి ఒకరు ఆత్మీయ అనురాగాలతో దసరా శుభాకాంక్షలు తెలియజేసుకొని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలియజేయడమే అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి అనిమల్ల శ్రీరామ్,మూసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి,శ్రీనివాస్,సింగం కృష్ణ,గజం శ్రావణ్ కుమార్ అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## చేనేత కళాకారుడికి ఎమ్మెల్యే వేగుళ్ళ అభినందన..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (మండపేట)అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్..

కపిలేశ్వరపురం మండలం, నేలటూరు గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షుల పుల్లాజీ ను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు. పుల్లాజీ తన చేనేత మగ్గంతో వస్త్రం పై తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ గుర్తులను తయారు చేసి శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ను కలసారు. ఆ వస్త్రాలను ఎమ్మెల్యే చేతుల మీదిగా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ పుల్లాజీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలటూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు రుద్రాక్షుల సోమేష్, సిద్దాని సుబ్రహ్మణ్యం, రుద్రాక్షుల వెంకట గణేష్, అల్లం శ్రీను, చల్లా సుబ్రహ్మణ్యం, మండపేట చేనేత సొసైటీ సెక్రటరీ గణపతి, మండపేట 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, కదలి గోవిందరాజు, వాసా దుర్గారావు, అందె గణపతి, బేసే శ్రీనివాసరావు, గుడిమెట్ల పాండురంగ, గుడిమెట్ల దివాకర్, సిద్దాని దుర్గా సత్య ప్రసన్నకుమార్, రుద్రాక్షుల వెంకటేశ్వరరావు, తదితర్లు పాల్గొన్నారు.



## తుంగభద్ర కు భారీగా వరద



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 13:
ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తుండడంతో తుంగభద్ర జలాశయానికి మరోసారి వరద నీరు పోటెత్తింది. దీంతో డ్యాం 20 క్రస్ట్ గేట్లను 2.5 అడుగుల మేర పైకెత్తి 74,376 క్యూసెక్కులను నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం ఇన్ఫ్లో 84, 141 క్యూసెక్కులు ఉండగా అన్ని కలుపుకొని వచ్చిన నీటిని వచ్చినట్లుగా విడుదల చేస్తున్నారు. అక్టోబర్ మాసంలో కూడా ఇన్ఫ్లో భారీగా ఉండడంతో డ్యాం నిండుకుండను తలపిస్తోంది.

## అనంతపురంలో తండ్రి పై తనయుడి దాడి



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 13 :
అనంతపురం నగరం బళ్లారి బైపాస్ లో నివాసం ఉండే రవీంద్ర రెడ్డి పై తనయుడు కృష్ణారెడ్డి శనివారం రోకలిబండతో దాడి చేసి గాయపరిచాడు. అపస్మారత స్థితిలో పడి ఉన్న రవీందర్ రెడ్డిని గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.కుటుంబ కలహారాల కారణంగా తండ్రిపై దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పొలమూరులో వైభవంగా101 మంది కన్యమణుల పూజలు



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్..
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామం ఎన్టీఆర్ కాలనీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీదేవి నవరాత్రుల మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఖండవిల్లి రంగాచార్యులు, సత్య వెంకట మురళీకృష్ణ ఆధ్వర్యంలో విజయదశమి పర్వదినం సందర్భంగా 101 మంది కన్య మణుల పూజా కార్యక్రమం పిల్లి శ్రీనివాస్ సతీమణి కాశీరత్నం,వారి పెద్ద అల్లుడు శివరాం సతీమణి అంజలీదేవి చిన్న అల్లుడు శ్రీనివాస్ సతీమణి వీరమణి దంపతులు( అనపర్తి శ్రీ ఉమాశంకర్ పూజా సామాగ్రి) వారిచే వైభవంగా పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. 101 కన్యమణులు అందరికీ అమ్మవారి ఫోటో, రవికిలముక్క, గాజులు, పసుపు కుంకుమ బాక్స్, ఇత్తడి పల్లం, పిల్లలకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, శ్రీ శారదా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, భవానీలు, సత్సంగ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓం సిల్వర్ షాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్..
శనివారం విజయదశమి పర్వదినం సందర్భంగా అనపర్తి ఓం సిల్వర్స్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, అనపర్తి నారాయణరెడ్డి కంటి ఆసుపత్రి ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ తేతలి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ తేతలి సత్యనారాయణ రెడ్డి గారు ఓం సిల్వర్స్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి క్యాష్ కౌంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఓం జ్యువెలేర్స్ వారి వ్యాపారం దిన దిన ప్రవర్ధమనమవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ ప్రెసిడెంట్ నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి గారు, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి గారు ,ఎన్ సి ఆర్ మురళీ , గోపి ఎంపిటిసి 5 ఏడుకొండలు, కొండేటి భీమేష్, తదితరులు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## నారీ శక్తి విజయోత్సవం మహిళా లోకానికి గెలుపు -మంత్రి దుర్గేష్



తూర్పుగోదావరి జిల్లా (నిడదవోలు)అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్..
విజయవాడలో జరుగుతున్న నారీశక్తి విజయోత్సవ సభలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆధ్యాత్మికత స్ఫురించేలా, మహిళా సాధికారత చాటేలా తీర్చిదిద్దిన కార్యక్రమ ఏర్పాట్లపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేసారు.మంత్రి దుర్గేష్
మ ట్లాడుతూ...మాతృత్వం, వీరత్వం, దాతృత్వం స్త్రీ మూర్తికే సాధ్యం అని కొనియాడారు.మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ.త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణించారు
నారీశక్తి విజయోత్సవం కార్యక్రమం నిర్వహించడం రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖకు లభించిన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.
గత ఐదేళ్లలో మహిళా హక్కులు హరించబడ్డాయని, బాలికలు అక్రమ రవాణాకు గురయ్యారని, మహిళాశక్తి సన్నగిల్లిపోయిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తోందని స్పష్టం చేసారు.మహిళామూర్తులకు పురుషులందరూ దన్నుగా నిలవాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా నారీశక్తి విజయోత్సవం కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియగా, కార్యక్రమం ఏరకంగా ఉండాలని స్వరూప స్వభావాలను అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి ధన్యవాదాలు తెలియజేసారు.అంతిమంగా చెడు పై ఎప్పుడూ మంచి అనేదే గెలుస్తుందని గుర్తుచేసే రోజు విజయదశమి అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పరమార్థాన్ని ఎప్పుడూ గుర్తుంచుకుందామని, నారీ శక్తికి దసరా వేడుకలు నిదర్శనం అన్నారు. ఈ దసరా ప్రజల జీవితంలోని చీకటిని, బాధను దహించి మీకు ఆనందం, శ్రేయస్సును తెస్తుందని ఆశిస్తున్నానని,విజయానందాలతో ప్రజల జీవితం దేదీప్యమానంగా వెలుగొందాలని, భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా సాగాలని మంత్రి ఆకాంక్షించారు.. ప్రజలంతా సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశాభావం వ్యక్తం చేసారు.విజయదశమి సందర్భంగా అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అయిన కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

## నేడు యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

-జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం)అక్టోబర్ 13..
నిజం చెపుతాం న్యూస్.
ప్రతి సోమవారం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక -పీజీఆర్ఎస్ అక్టోబర్ 14వ తేదీన యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించుటకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.కావున జిల్లా ప్రజలు, అర్జీ దారులు ఈ విషయాన్ని గమనించాలని, వారి అర్జీలని క్షేత్ర స్థాయిలో స్థానికంగా అందుబాటులో ఉండే డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. అర్జీదారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి సూచించారు.

## ప్రొఫెసర్:జి.యన్ సాయిబాబా కి విప్లవ జోహార్లు

ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13:జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నేరానికి అర్బన్ నక్సలైటుగా, మావోయిస్టు యాక్టివిస్టుగా ముద్ర వేయబడి పదేళ్లు జైలు శిక్షలతో అనారోగ్యం పాలైన ప్రొఫెసర్:సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక ఏపిఆర్సిఎస్, ఏఐఎఫ్టీయు, ఏసిఎఫ్, పిడిఎస్యు(విజృంబన), పిఓడబ్ల్యూ(స్త్రీ విముక్తి) లు ఆదివారం పేర్కొన్నారు. 90 శాతం అంగవైకల్యంతో అమలాపురం నుండి హైదరాబాదుకు అక్కడి నుండి ఢిల్లీ యూనివర్సిటీ దాకా ప్రజా ఉద్యమాల గుండా ఆయన సాగించిన పయనం ఎంతో మందికి ఆదర్శం అన్నారు. అక్టోబర్,12,2024 నీమ్స్ లో అకాల మరణం చెందిన ప్రొఫెసర్: జి.ఎన్ సాయిబాబాకి ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తుందన్నారు. తీవ్రమైన రాజ్య హింసలో, అకారణ శిక్షల మధ్య దశాబ్దం పాటు తీవ్రమైన నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ఆయన జీవితం నుండి నేటి యువత నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని తెలిపారు. శరీరమంతా కదిలే కుర్చీలపై సాగిన ప్రొఫెసర్: సాయిబాబాను అక్రమ కేసులో ఇరికించి జీవిత శిక్షలు విధించడం వలస న్యాయ పద్ధతులకు చిహ్నంమని, దేశద్రోహ చట్టాలతో, %ఖూ్రూా% లాంటి నిరంకుశ చట్టాలతో నిరపరాధిగా నిరూపించుకునే బాధ్యత రాజ్యం నుండి ముద్దాయికి సంక్రమించడం, పదేళ్ల తర్వాత నిరపరాధిగా తేల్చడమే అతని మరణానికి మూలకారణం. అందుకే ఇది రాజ్యం హత్య తప్ప మరొకటి కాదని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రొఫెసర్:సాయిబాబా ను విడుదల చేయాలనీ ఒత్తిళ్ళు వచ్చినప్పటికీ కూడా పాలకులు విడుదల చేయలేదని వారు పేర్కొన్నారు. భారత న్యాయ సంహిత పేరిట వలస చట్టాలను మరింత పదును పెడుతున్న దుర్మార్గాన్ని, ప్రజాస్వామిక వాదుల గొంతు నొక్కి, దండకారణ్యంలో ప్రజలపై అధర్మ యుద్ధాన్ని సాగిస్తున్న పాలక కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటమేనని వారు అన్నారు. ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక జి.యన్ సాయిబాబాకు మనం అందించే నిజమైన నివాళి కాగలదని వారు వివరించారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు:కుంచే అంజిబాబు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13:మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి .ఎన్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమానికి తీరనిలోటని ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు అన్నారు. పిఠాపురం నియోజకవర్గం, మండల కేంద్రం గొల్లప్రోలు జగనన్న కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (%ూ్రా=జూ%), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య(%ూా×ఖీఖ%) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జీ.ఎన్. సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు
మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో 90% అంగవైకల్యం ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను 10 ఏళ్ల పాటు జైలులో ఉంచి తన ఆరోగ్య సమస్యలను పట్టించుకోకుండా ఎన్నో చిత్రహింసలకు గురిచేసి, మానసికంగా వేధించారన్నారు. కనీసం తన తల్లి చనిపోతే కడచూపు చూడనివ్వలేదని అన్నారు. ఈ దేశంలో పీడిత ప్రజల గొంతై మాట్లాడిన మేధావులను చిత్రహింసలకు గురి చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఆదివాసి హక్కులనేత పాస్టర్ స్టాన్ స్వామి కి కూడా జైలులో బెయిల్ ఇవ్వకుండా, సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేయడం వలన చనిపోయాడని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా పీడిత ప్రజల విముక్తి కోసం తన కళాన్ని, గలాన్ని వినియోగించి చనిపోయేంత వరకు పోరాడరన్నారు. ఖైదీల హక్కుల కోసం పోరాటం మొదలుకొని గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా మరియు దళిత, ఆదివాసి హక్కుల కోసం పోరాడిన మహానీయుడని కొనియాడారు. ప్రొఫెసర్ సాయిబాబా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో ఒక రైతు కుటుంబంలో జన్మించి ఢిల్లీ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకి తీరని లోటని అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు తదితర ప్రజా సంఘాల తరఫున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి, వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయా సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టు జిల్లా నాయకులు డి నారాయణ మూర్తి, కేశవరపు వీరన్న, గొర్ల శివ, బల్ల సోమరాజు, వేగిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడిగిన ముత్యంలా భాసిల్లిన ప్రొఫెసర్ సాయిబాబా

- - - సాయిబాబాకు నివాళులర్పించిన పౌర సంక్షేమ సంఘం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13:సామాజిక పౌర హక్కుల యోధుడు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ - ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం నివాసి గోకరకొండ నాగ సాయి బాబా (57) మృతి ప్రజాస్వామ్య అణచివేతకు జరిగిన అసాధారణ దుస్సంఘటనగా ప్రముఖ సామాజిక వేత్త పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. బాల్యం నుండి తీవ్ర మైన వైకల్యంతోనే జీవి తాన్ని ఎదురొడ్డి పోరాడుతూ ఉన్నత విద్యలు చదివి ఢిల్లీ యూనివర్సిటీ ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా వేలమంది విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్ అందించిన ప్రజ్ఞాశాలిగా పేర్కొన్నారు. తుది జీవితంలో తీవ్ర అనారోగ్యకర మరణానికి ఏడాది ముందు మావోయిస్టుల తో సంభంధాలున్నాయన్న అభియోగంతో 9ఏళ్ల పాటు చేయని నేరానికి చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ- అన్లా ఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్) కింద బెయిల్ లేకుండా నాగ పూర్ జైలులో కఠిన శిక్ష ఎదుర్కోవడం.. సుప్రీం కోర్టు ఆదేశాలతో తుదకు నిర్దోషిగా హైకోర్టు ధర్మాసనం ప్రకటించడం ప్రజాస్వామ్యానికి పదేళ్లు సంకెళ్లు పడిన నాటి చీకటి అధ్యాయం తీరు దురదృష్టకర ఘటనగా దేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కడిగిన ముత్యంగా జన జీవన స్రవంతిలోకి వచ్చిన సాయిబాబా జైలు జీవితంలో ఏర్పడిన తీవ్ర అనారోగ్యానికి బలవ్వడం బాధాకరమన్నారు. విలువైన విద్యా వేత్తను ప్రజాసామ్య హక్కులు కాపాడే వారధిని కోల్పోయిన సమాజానికి తీరని లోటుగా అభివర్ణించి సాయిబాబా కు నివాళు లర్పించారు.

## త్రిపురసుందరి ఆలయంలో వ్యాపార ధోరణి తొలగించాలి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13: దసరాఉత్సవాలు ముగిసినందున సూర్యారావు పేట బాలత్రిపుర సుందరి ఆలయంలో ఆలయ ప్రవేశ ధరలు తొలగించాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. దసరా ఉత్సవాల్లో గతం మాదిరి ఎంట్రీ పాస్ విధానం తొలగించినప్పటికీ పెద్దఎత్తున పక్కదారిన ప్రత్యేక దర్శనాలు చేయించడం విమర్శలకు దారితీసిందన్నారు. ఆలయంలో వచ్చిన భక్తులకు ప్రసాద పంపిణీ తూతూ మంత్రంగా జరిగిందన్నారు. ఆలయంలో పూజలు ఆశీర్వాదాలు శఠగోపాలు ఫక్తు వ్యాపార ధోరణిగా తయారవ్వడం వలన అమ్మవారి సాధారణ దర్శన భక్తులు మనోవేదనకు గురయ్యారన్నారు. ఆలయంలో అన్నదానం 50మందికి పెట్టి 500 మందికి చేస్తున్నట్టుగా ప్రహసనం చేయడం విడ్డూరంగా వుందన్నారు. ఆలయ ఈవో మారినా నిర్వహణలో మార్పులు రాలేదన్నారు. త్రిపుర సుందరి ఆలయ కోనేరు పరిశుభ్రత ఆధ్యాత్మిక పార్కు గా చేయాల్సిన అభివృద్ధి పట్ల నగర పాలక సంస్థ తోడ్పాటుతో కృషి చెయ్యాల్సిన బాధ్యత దేవాదాయ శాఖ అధికారులపై వుందన్నారు. ఆలయం రహదారిలైన రామాలయం వీధి, బాదం వారి వీధుల్లో సాయంత్రం వేళ నుండి అర్ధరాత్రి వరకు అసాంఘిక శక్తులు మద్యం సీసా లతో గంజాయి దట్టింపు తో వుంటున్నందున మహిళలు ఆలయానికి రావడానికి అసౌకర్యం చెందుతున్న దుస్థితి వుందన్నారు. తగిన పర్యవేక్షణ కోసం ఆలయ అధికారులు పోలీస్ శాఖ సహకారాన్ని కోరాలన్నారు. ఆలయ రహదారుల్లో వీధి దీపాలు ఫ్లడ్ లైట్ల వెలుతురులో వుండే విధంగా కోనేరు లోపలకు చేరకుండా వుండేందుకు కార్పొరేషన్, ఇంజనీరింగ్ హెల్త్ అధికారుల తోడ్పాటు తీసుకునే లా చర్యలు వహించాలన్నారు. రామాలయం వీధిలో వాహనాల నిలుపుదల తోపుడు బండ్ల ఇతర వ్యర్థాల పార్కింగ్ తొలగించాలన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కాకినాడ రోడ్ లో ప్రమాదం : మహిళ మృతి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం మాదవపట్నం - వికేరాయపురం మార్గమధ్యలో రోడ్డు గుంతలో పడి తలకు గాయామై మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. జార్జ్ పేట నుండి పెద్దాపురం బైక్ పై భార్య భర్తలు ఇద్దరూ వెళుతుండగా రోడ్డు మధ్యలో ఉన్న గుంతలో బైక్ పడడంతో బైక్ పై నుండి తూలి రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో దొంతన ఆదిలక్ష్మి (60) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. భార్య మృతి చెందడంతో భర్త రోధిస్తున్న తీరు పలువురిని కలచివేసింది. ప్రమాదంపై కేసును సామర్లకోట పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగజ్జివన్ రామ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన మందపల్లి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13:కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, దోమాడ గ్రామంలో బాబు జగజీవన్ రామ్ విగ్రహమునకు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందపల్లి సత్యనారాయణ మాదిగ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం ఎక్స్ జెడ్పిటిసి చిర్ర వరప్రసాద్, పెదపూడి ఎంపిటిసి టిడిపి వల్లూరు అన్నారం, తదితరులు పాల్గొన్నారు.

## మెళ్ళూరు హనుమాన్ ఆలయానికి రెండున్నర సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన దంపతులు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్..

బిక్కవోలు మండలం మెళ్ళూరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయానికి గ్రామానికి చెందిన చవ్వాకుల సీతారామమూర్తి (రాంబాబు)కనక దుర్గాదేవి దంపతులు రెండున్నర సెంట్ల స్థలం విరాళంగా అందజేసారని ఆలయ కమిటీ కన్వీనర్ దూళ్ల నాగబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఈ స్థలములో ఆలయ సామాగ్రి భద్రపరచుటకు, భజన భక్తుల విశ్రాంతికి ఉపయోగపడేలా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు దంపతులు ఆదివారం శంకుస్థాపన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ జమ్మి చెట్టు నాటి పెంచండి



డాక్టర్ సుంకరి రామకృష్ణారావు.
విశ్రాంత ఉపకులపతి,
కృష్ణా యూనివర్సిటీ.

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13: ప్రతి ఒక్కరూ జమ్మి చెట్టు నాటి పెంచండి పూజించండి అని కృష్ణా యూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ సుంకరి రామకృష్ణారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం సీతమ్మ ధార లోని జివిఎంసి పార్క్ లో జమ్మి చెట్టు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. తులసి , ఉసిరి , మారేడు , వేప , మోదుగ, రావి , జమ్మి వంటి ఆయుర్వేద గుణాలు గల చెట్లని మనం దేవతా వృక్షాలుగా పూజిస్తామన్నారు.

ఆయుర్వేద మందులలో జమ్మిచెట్టు ఆకు, పువ్వులు, విత్తనాలు, చెట్టు బెరడు అన్నీ ఉపయోగిస్తారు. కొన్ని జమ్మి ఆకులు, కొంచం చెట్టు బెరడు, రెండు మిరియాలు నూరి మాత్రలు చేసుకొని మజ్జిగతో వేసుకుంటే అతిసార వ్యాధి తగ్గుతుంది. జమ్మి ఆకుల నుండి పసరు తీసి దానిని పుళ్ళు ఉన్న చోట రాస్తే కుష్ఠువ్యాధి నశిస్తుంది. జమ్మి పూలను చెక్కరతో కలిపి సేవించడం వలన గర్భస్రావం జరగకుండా నిరోధించబడుతుంది. జమ్మి చెట్టు బెరడు దగ్గు, ఆస్తమా మొదలైన వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుంది. ఇలా ఎన్నో రోగాలకు ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు విశ్లేషిస్తున్నారు అని పేర్కొన్నారు. అందుకే ఈ చెట్టుకు సురభి బంగారం అనే పేరు వచ్చింది అన్నారు. పంచ బిళ్వాష్టకాలలో జమ్మి ఒకటి అని వివరించారు.

## పీడిత ప్రజల హక్కులకై నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ప్రొఫెసర్ సాయిబాబా జీవితం ఆదర్శనీయం

.వల్లూరి రాజబాబు




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13: మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ప్రజా ఉద్యమకారుడు ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మరణం పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, మండల కేంద్రం పెదపూడి శివారు కైకవోలు సెంటర్లో ఏపీఆర్సిఎస్ జెండా ఫోల్ వద్ద ప్రజా సంఘాల శ్రేణులు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కమిటీ సభ్యులు మడికి సత్యం, వెళ్లే సత్తిబాబు, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య(%ఖూఔ%) కన్వీనర్ బొచ్చా యేసు, అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి బి శ్రీనివాస్, తదితరులు ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరు రాజీవ్ మాట్లాడుతూ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నేరానికి అర్బన్ నక్సలైటుగా, మావోయిస్టు యాక్టివిస్టుగా ముద్ర వేయబడి పదేళ్లు జైలు శిక్షలతో అనారోగ్యం పాలైన ప్రొఫెసర్: సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు..90 శాతం అంగవైకల్యంతో అమలాపురం నుండి హైదరాబాదుకు అక్కడి నుండి ఢిల్లీ యూనివర్సిటీ దాకా ప్రజా ఉద్యమాల గుండా ఆయన సాగించిన పయనం ఎంతోమందికి ఆదర్శం అన్నారు. తీవ్రమైన రాజ్య హింసలో, అకారణ శిక్షల మధ్య దశాబ్దం పాటు తీవ్రమైన నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ఆయన జీవితం నుండి నేటి యువత నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. దేశద్రోహ చట్టాలతో, %ఖాూాూ% లాంటి నిరంకుశ చట్టాలతో నిరపరాధిగా నిరూపించుకునే బాధ్యత రాజ్యం నుండి ముద్దాయికి సంక్రమించడం, పదేళ్ల తర్వాత నిరపరాధిగా తేల్చడమే అతని మరణానికి మూలకారణం అన్నారు. అందుకే ఇది రాజ్యం హత్య తప్ప మరొకటి కాదన్నారు. భారత న్యాయ సంహిత పేరిట వలస చట్టాలను మరింత పదును పెడుతున్న దుర్మార్గాన్ని, ప్రజాస్వామిక వాదుల గొంతు నొక్కి, దండకారణ్యంలో ప్రజలపై అధర్మ యుద్ధాన్ని సాగిస్తున్న పాలక కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటమే, జి.యన్ సాయిబాబాకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజా సంఘాల తరపున ప్రొఫెసర్ సాయిబాబా కు ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బంగారు ప్రసాద్, బొచ్చ అనిల్, విరగని అజయ్, కొవ్వూరు అనిల్ కుమార్ రెడ్డి, సత్తి సూర్యనారాయణ రెడ్డి , అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి నీటిలో తాగునీటి పైపుల లీకేజీ తో ప్రజలు బెంబేలు



ఏలూరు అక్టోబర్13( నిజం పత్రిక ప్రతినిధి): మండల కేంద్రం భీమడోలు బస్టాండ్ ప్రధాన రహదారి కూడలి వద్ద మురుగు కాలువ ఇది. గత ఆరు నెలలుగా కాలువలో మురుగు తొలగించలేదు. భీమడోలు పలు ప్రాంతాలకు ద్వారా నీటిని చేస్తున్నారు. పైపులైన్ లీకులు వల్ల తాగునీటి పైపుల్లోకి మురుగనీరు వెళ్లి కుళాయిల ద్వారా వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గత కొంతకాలంగా మురుగు కాలువలో పైపుల ద్వారా ఇళ్లకు కుళాయిల ద్వారా వచ్చే నీటిని తాగి అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరోపక్క ఎక్కడ డయేరియా వ్యాధి బారిన పడతామునని భయాందోళనలు చెందుతున్నారు. పంచాయతీ అధికారులు,మండల అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ పరిస్థితి ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి మురికి కాలువలో ఉన్న పైపులను తొలగించాలని కోరుతున్నారు.

## అలుగుల గూడెంలో తాగునీరు వృధా



ఏలూరు అక్టోబర్ 13: (నిజం పత్రిక ప్రతినిధి) : మండల కేంద్రం దెందులూరు నియోజకవర్గం దెందులూరు పంచాయతీ పరిధిలోని అలుగుల గూడెంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రహదారికి ఇరు వైపులా కుళాయిలకు లాకులు లేకపోవడంతో నెల రోజులుగా తాగునీరు వృధాగా పోతూ, కుళాయిల వద్ద అపరిశుభ్ర వాతావరణ నెలకొని మహిళలు ఇక్కట్లకు గురవుతున్నారు. పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసిన తమ సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. మండల స్థాయి అధికారులు పట్టించుకుని గ్రామంలో మూతలు ఏర్పాటుచేసి తాగునీటి అరికట్టాలని కోరుతున్నారు.

## సానిగూడెం ఓ హెచ్ ఆర్ ట్యాంకు వద్ద అపరిశుభ్ర వాతావరణం



ఏలూరు అక్టోబర్ 13 ( నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో ప్రజలుకు తాగు నీటి సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంక్ సంపు వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. పంపు ఆపరేటర్ కానీ, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది గానీ అపరిశుభ్రను పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ఒకసారి ట్యాంకును శుభ్రపరచి, తదుపరి శుభ్రపరిచే తేదీలను నమోదు చేయాల్సి ఉండగా గ్రామపంచాయతీ నీటి సరఫరా విభాగం సిబ్బంది వాటిని అమలు పరచడం లేదని చెబుతున్నారు. గ్రామపంచాయతీ అధికారి చర్యలు తీసుకుని ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అన్నవరం లో స్వామి వారికి అత్యంత వైభవంగా టేకు రధ సేవ



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13: అన్నవరం దేవస్థానంలో ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా ప్రతి ఆదివారము జరిగే టేకు రధ సేవ ఈ ఆదివారం కూడా అత్యంత వైభవంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ఒక జంట పాల్గొనడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామ్మోహన్రావు, ఐ వి రామారావు, సూపర్డెంట్ సతీష్, బలువు వాసు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు -కలెక్టరు పి ప్రశాంతి




తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం)అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని 253 గ్రామ పంచాయతీ లలో 938 పనులను రూ.8315 .19 లక్షల అంచనాతో ఉపాధి హామి పథకం పనులను చేపట్టడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 14 నుంచి 20 వ తేదీ వరకు ఏడు నియోజక వర్గాలలో స్థానిక శాసన సభ్యులు ఆధ్వర్యంలో వారోత్సవాలు కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నట్లు ఆమె తెలియ చేశారు. నిడదవోలు మండలం సింగవరం గ్రామంలో రూ.30 లక్షలు 98 వేల తో చేపట్టనున్న ఆరు సి సి రహాదారి పనులకు శంకుస్థాపన రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. వారోత్సవాలలో నియోజక వర్గాలు వారీగా ఆయా ప్రజా ప్రతినిధులు సమక్షంలో శంఖుస్థాపన ద్వారా చేపట్టనున్న పనుల వివరాలు తెలియజేసారు. అనపర్తి నియోజకవర్గం పరిధిలో 195 పనులు రూ.1236.57 లక్షలు , కొవ్వూరు 44 పనులు రూ.364 లక్షలు , రాజమండ్రీ రూరల్ 251 పనులు రూ.1771 లక్షలు , జగ్గంపేట (గోకవరం మండలం) 59 పనులు రూ.1143.89 లక్షలు , గోపాలపురం 81 పనులు రూ.1026.70 లక్షలు , నిడదవోలు 211 పనులు రూ.1238.33 లక్షలు , రాజానగరం 97 పనులు రూ.1534.70 లక్షలు.అని కలెక్టర్ తెలిపారు.

## పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు నిషిద్ధం

- - - రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న కారణంగా ఏజెన్సీలో పర్యాటక ప్రాంతాలకు ఎవరూ వెళ్లవద్దని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. ఈనెల 14 నుండి 17 వరకు వర్షాల కారణంగా పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం జరగదని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలను ఈనెల 14 నుండి 17 తారీకు వరకు పర్యటకులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం జరగదని తెలిపారు. తుపాను, భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు ఎక్కడికి అక్కడ అధికారులను సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలకు కొండ కాలువలు ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉన్నందున కాలినడకన కాలువలు తగ్గేవరకు, కాలువలు దాటవద్దని తెలిపారు. భారీ వర్షాలు కారణంగా ఏజెన్సీలోని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# అంతా మా ఇష్టం

## డిజె సౌండ్ తో రెండు నిండు ప్రాణాలు బలి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 13: డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లాలో దశరా ఉత్సవాల సందర్భంగా డిజె సిష్టం సౌండ్ కారణంగా రెండు నిండు ప్రాణాలు గాలిలో కలసి పోయాయి. ఉప్పలగుప్తం మండలం, వాడపర్రు గ్రామంలో చప్పిడి మోహనరావు, అమలాపురం లో పప్పుల వినయ్ డిజే సౌండ్ తో మృతి చెందారు. ఆ గ్రామాల లో ఆయా కుటుంబాల లో విషాద ఛాయలు నెలకున్నాయి. దీనికి బాధ్యులెవరు...!పది రోజులు పండుగ ఎంతో ఆనందంగా జరుపుకున్న ఆ కుటుంబాలను ఎవరు ఓదార్చగలరు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకుని డిజె సౌండ్ సిష్టం నిషేదించింది. మన రాష్ట్రంలో డిజె సౌండ్ కు అనుమతి ఇచ్చేసారు.పరిమితి మించి డిసిబుల్స్ సౌండ్ పెంచేయడంతో ఎంతోమంది ఇబ్బందులకు గురయ్యారు. సుగర్, బిపి, వంటి దీర్ఘకాలిక రోగులు ధ్వనికాలుష్యంతో చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాంప్రదాయం, ఆచారం అంటు ధ్వనికాలుష్యంతో ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారు. రోడ్లపై ఉత్సవాలు కారణంగా ప్రయాణీకులు, బారీ వాహన దారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పండుగలు అందరిని సంతోష పెట్టే విధంగా ఉండాలి తప్ప కొందరిలో విషాదం కలిగించే లా వుండకూడదు. పండుగ ఉత్సావాలంటేనే యువత ఎగబడతారు.

యువత విజ్ఞానం వైపు మళ్లే విధంగా క్రీడలు, క్విజ్, పాటల పోటీలు, విజ్ఞానం కలిగించే ఎంటర్టైన్మెంట్ కు సంబందించిన కార్యక్రమాలు ఉత్సవాల నిర్వహాకులు చేపడితే బాగుంటుంది. రికార్డింగ్ డ్యాన్సులు, కోడిపందాలు, గుండాటలు, ఎడ్లపందాలు, పందుల పందాలు వంటి హానికలిగించే కార్యక్రమాలకు అనుమతులివ్వరాదు. ధ్వని కాలుష్యం నిషేధించాలి. తెలంగాణ ప్రభుత్వం ముందు జాగ్రత్తగా డిజె సిష్టం సౌండ్ ను నిషేదించినందుకు అభినందనలు. రాబోయే రోజుల లో హానికలిగించే కార్యక్రమాలను నిషేధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్ట గలదని ఆశిద్దాం...!!


## బి ఎన్ బి రావు ఆదర్శప్రాయులు

### ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం అక్టోబరు 13(నిజం చెపుతాం ప్రతినిధి) : సామాజిక సేవా కార్యక్రమాల్లో బి.ఎన్ .బి రావు గారు అందరికీ ఆదర్శప్రాయులనే ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు ఆశాజ్యోతి అశ్రమంలో బి.ఎన్.బి రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్వతీపురం ప్రాంతంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి నేటి రేపటి తరాలకు బి.ఎన్.బి రావు ఓ స్ఫూర్తిగా నిలవడం అభినందనీయమన్నారు ఆశాజ్యోతి అశ్రమం ఏర్పాటు లో చొరవ మరింతమంది సహాయ సహకారాలతో ఆశ్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ చాలామంది బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం అంకితభావానికి అర్థం పడుతుందన్నారు ఇలాగే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అందుకు తన వంతు పూర్తి సహకారం ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి వరద బాధితుల సహాయార్థం తనయుడు రామ్ చరణ్‌తో కలిసి ప్రకటించిన కోటి రూపాయల చెక్‌లను అందజేసిన మెగాస్టార్ చిరంజీవి





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)12– అక్టోబర్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా ఈ రోజు హైద్రాబాద్ లోని ఆయన నివాసం లో కలిశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలతో వరదలు సంభవించి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సినీ పరిశ్రమ తమ వంతుగా ప్రభుత్వానికి మద్ధతుని ప్రకటిస్తూ విరాళాలను అందజేసింది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న ప్రతీసారి సినీ పరిశ్రమ నుంచి తన వంతు మద్ధతుని చిరంజీవి అండ్ ఫ్యామిలీ తెలియచేస్తుంటుందనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి, ఆయన తనయుడు రామ్ చరణ్ కలిసి తెలుగు రాష్ట్రాలకు తలో కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా చంద్రబాబు నాయుడుని కలిసిన చిరంజీవి తన యాభై లక్షల రూపయాల చెక్‌తో పాటు, రామ్ చరణ్ యాభై లక్షల రూపాయల చెక్‌ను.మొత్తం కోటి రూపాయల చెక్‌లను అందజేశారు.






**-సమయపాలన పాటించని తపాలా ఉద్యోగులు**

**-నిరీక్షణతో ప్రజల అవస్థలు**

ఏలూరు అక్టోబర్ 13( నిజం ప్రతినిధి) : జిల్లా కేంద్రం ఏలూరులోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ ఉద్యోగుల పనితీరుపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విధులకు హాజరు కాకపోవడం, సమయపాలన పాటించకుండా భోజన విరామ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం, భోజన సమయం తర్వాత సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో, కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్పీడ్ పోస్ట్, పార్సిల్ బుకింగ్, ఎల్ ఆర్ ఎల్ ఐ, ఆర్ పి ఎల్ ఐ ప్రీమియం చెల్లింపుల కోసం వచ్చే ప్రజలకు పోస్టల్ కార్యాలయం కౌంటర్లలో కాళీ సీట్లు దర్శనమిస్తున్నాయి. సిబ్బంది ఎప్పుడు సీట్లలో దర్శనం ఇస్తారోనని ఎదురుచూస్తూ ప్రతిరోజు నిరీక్షణ తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోస్టల్ శాఖ ప్రధాన కార్యాలయంలోనే ఈ పరిస్థితి ఉంటే, ఇక బ్రాంచ్,గ్రామీణ కార్యాలయాల్లో తపాలా సేవలు ఏ విధంగా ఉన్నాయో ఊహించుకోవచ్చు. పోస్టల్ శాఖ ప్రకారం బోధన విరామ సమయం నిమిషాలు,అంటే గం.13 నుండి 13.30 నిమిషాల వరకు ఉంది.1.30 నిమిషాలకు సిబ్బంది విధులకు హాజరై సీట్లలో దర్శనం ఇవ్వాలి.కానీ మధ్యాహ్నం 2 గం. నుండి 2.30 నిమిషాల వరకు విధులకు హాజరు కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ,బ్రాంచ్ కార్యాలయాల్లో అదే తీరు : ఏలూరు నగరంలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్, గ్రామీణ పోస్టల్ కార్యాలయాల్లో అదే తీరు ప్రదర్శిస్తున్నారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రజలకు అవసరమైన పోస్టల్‌ఆర్డర్, స్టాంపులు,ఇతర పంపిణీ చేయడానికి ప్రధాన తపాలా కార్యాలయంలో ట్రెజరీలో స్టాక్ చేస్తారు.బ్రాంచ్ కార్యాలయాల్లో, గ్రామీణ పోస్టల్ కార్యాలయాల్లో వీటి కొరత ఏర్పడితే,వాటిని ట్రెజరీలో ఇండియన్ పెట్టి తెచ్చుకోవాల్సి ఉంది.కానీ వారాలు,నెలల తరబడి బ్రాంచ్,గ్రామీణ పోస్టల్ కార్యాలయాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు అవసరమైన పత్రాలు, స్టాంపులు లభించక ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాటగా విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పోస్టల్ శాఖ కార్యాలయాల్లో సేవలో లోపాలను సరిచేయాలని కోరుతున్నారు.




## చేనేత కళాకారుడికి ఎమ్మెల్యే వేగుళ్ళ అభినందన...



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (మండపేట)అక్టోబర్ 12..నిజం చెపుతాం న్యూస్..

కపిలేశ్వరపురం మండలం, నేలటూరు గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షుల పుల్లాజీ ను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు. పుల్లాజీ తన చేనేత మగ్గంతో వస్త్రం పై తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ గుర్తులను తయారు చేసి శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ను కలసారు. ఆ వస్త్రాలను ఎమ్మెల్యే చేతుల మీదిగా ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ పుల్లాజీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలటూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు రుద్రాక్షుల సోమేష్, సిద్దాని సుబ్రహ్మణ్యం, రుద్రాక్షుల వెంకట గణేష్, అల్లం శ్రీను, చల్లా సుబ్రహ్మణ్యం, మండపేట చేనేత సొసైటీ సెక్రటరీ గణపతి, మండపేట 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, కడలి గోవిందరాజు, వాసా దుర్గారావు, అందె గణపతి, బేసే శ్రీనివాసరావు, గుడిమెట్ల పాండురంగ, గుడిమెట్ల దివాకర్, సిద్దాని దుర్గా సత్య ప్రసన్నకుమార్, రుద్రాక్షుల వెంకటేశ్వరరావు, తదితర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన నీరు అందించాలి: కమిషనర్



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)12– అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. శనివారం నిడుబ్రోలు సమ్మర్ స్టోరేజ్ ని సందర్శించారు. నీటి శుద్ధి ప్లాంట్, సిబ్బంది హాజరు పరిసరాల పరిశుభ్రత అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీరు కలుషితం లేకుండా ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేసి స్వచ్ఛమైననీరు పట్టణ ప్రాంతంలోకి సరఫరా చేయాలన్నారు.

## సృజనా"త్మకమైన ఆలోచనలు



అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్.

విజయవాడ : ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న కనకదుర్గమ్మకు ప్రతి ఏటా నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది విజయవంతగా ముగిశాయి. శనివారం శాస్త్రోక్తం గా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమం వైభవం జరిగింది . ఉత్సవాలలో అమ్మవారి దర్శనం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించింది. గతంలో లోపించిన సమన్వయం...ఈ ఉత్సవాలలో కనిపించలేదు. శాఖల మధ్య సమన్వయమే ఈ ఉత్సవాల విజయవంతానికి ప్రధాన కారణమని చెప్పక తప్పదు .భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం కృతకృత్యులయ్యారు. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏడాది ఏదో ఒక ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తి, భక్తులకు కలిగిన అసౌకర్యాలను అధిగమించేందుకు ఈ ఏడాది దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన వినూత్న ఆలోచనలతో పోలీస్ కమిషనర్ ఆదేశాలను అధికారులు సమన్వయంతో అమలు చేసి ఉత్సవాలలో సేవలందించారు.వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ నిరంతరం ఆయా శాఖల అధిపతులతో ప్రతి అంశంలోనూ ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడం ఈ ఉత్సవాలలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం. ముఖ్యంగా భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు అంచనా వేసి జగన్మాతను దర్శించుకునేందుకు ఎంత సమయం పడుతుంది, క్యూ లైన్ లో ఎంతసేపు ఉంటారో... అనే ఖచ్చితమైన అంచనాతో అందుకు తగినట్లు వారికి గతంలో కంటే మిన్నగా వాటర్ బాటిల్స్, వేడి పాలు, మజ్జిగ వంటి ద్రవపదార్థాల పంపిణీ కోసం అవసరమైన చర్యలు తీసుకోవడంలో సఫలీకృతమయ్యారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అందించిన సేవా కార్యక్రమాలు సైతం ఒక క్రమ పద్ధతిలో అందించేందుకు సమయానుకూలంగా ఆయా స్వచ్ఛంద సేవకులకు సరైన సమయంలో అవసరమైన ఆదేశాలు అందించడంతో జగన్మాతను దర్శించుకునేందుకు వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తికరమైన దర్శన భాగ్యం పొందేలా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. ఇదే క్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఒక నిర్దేశిత సమయం కేటాయించి, వారి వారి దర్శన వేళల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రోటోకాల్ విభాగం జాగరూకతతో వ్యవహరించి సామాన్య భక్తులకు సత్వర దర్శనం లభించేలా ఒక ప్రత్యేకమైన కార్యాచరణను అమలు చేయడం కూడా ఈ ఉత్సవాలలో ఒక వినూత్నమైన చర్య. గతంలో వాహనాలతో నిండిపోయిన ఘాట్ రోడ్డు మొత్తం ఈసారి మాత్రం అనుమతి ఉన్న వాహనాల రాకపోకలకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖ చేపట్టిన చర్యల వల్ల ప్రముఖుల దర్శనాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా సత్వరమే దర్శనం చేసుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల కారణంగా నగరంలోని పౌరులకు సాధారణంగా కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు చేపట్టిన చర్యలు కూడా ఉత్సవాల విజయవంతానికి ఒక ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ముఖ్యంగా ప్రతి ఏటా పోలీసు శాఖలోని కొందరు అధికారులు యూనిఫాం దుస్తులతో దర్శనాల పేరిట చూపిన అత్యుత్సాహం ఈసారి కనిపించదని ఉత్సవాల నిర్వహణకు ముందే ఏర్పాటుచేసిన వివిధ శాఖల సమన్వయ సమావేశంలో ఇచ్చిన మాట ప్రకారం కట్టడి చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రాష్ట్రస్థాయి క్రీకెట్ పోటీలకు ఎంపిక



గంభీరావుపేట, అక్టోబర్13, (నిజం చెపుతాం) గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుగులోత్ రాఘవ 7వ తరగతి చదువుతున్నాడు ఈనెల 4వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్జిఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్ సెలెక్షన్స్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ తెలిపారు, ఈ సందర్భంగా, వయసులో చిన్న వాడైనా రాఘవ క్రికెట్ ఆటపై తనకున్న ఆసక్తే ఈ స్తాయికి చేరుకునేలా చేసిందని రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం, ఉపాధ్యాయ బృందం, కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేంధర్ హర్షం వ్యక్తపరిచి, విద్యార్థి గుగులోతు రాఘవను అభినందించారు.

# డాక్టరేట్ అందుకున్న చింతలతడేపు మారుతిని సన్మానించిన 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ, అక్టోబర్ 13,(నిజం చెపుతాం)జవహర్ లాల్ నెహ్రూ విద్యాసంస్థలలో 1997-98 ఎస్.ఎస్.సి బ్యాచుకు చెందిన చింతలతడేపు మారుతి ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ, ఇంగ్లీష్ లిటరేచర్ లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న మారుతిని 1997-98 ఎస్.ఎస్.సి బ్యాచు 98చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జవహర్ లాల్ నెహ్రూ విద్యా సంస్థలలో 1997-98 ఎస్.ఎస్.సి బ్యాచు మిత్రులు పాల్గొన్నారు.

# ఆయుధ పూజలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం) విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి సంస్థానా అధ్యక్షులు రాజా కృష్ణదేవరావు, యువరాజ ఆరుద్ర రావుతో పాటు ఆయుధ పూజలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి అనంతరం రాజవంశీకుల కాలం నుంచి సాంప్రదాయ బద్ధంగా వస్తున్న శమీ పూజ నిమిత్తం కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల నుంచి నల్ల చెరువు కట్టమీదకు ఆయుధ సంపత్తితో ఊరేగింపుగా బయలుదేరి షమీ పూజలో పాల్గొని పట్టణ నియోజకవర్గ ప్రజలకు వారు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# భైరాపూర్ దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాదం



వెల్దండ( నిజం చెపుతాం) అక్టోబర్ 12 అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మెండే మల్లేష్ అన్నారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ దాతలు మెండే మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ యాదయ్య మల్లికార్జున చారి,వెంకటయ్య రమేష్ గౌడ్ సహకారంతో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,పాడి పంటలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల కుమార్ తల్లారి నరసింహ వెంకటయ్య గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

# పెద్దాపూర్ లో ఘనంగా అమ్మవారి శుభ యాత్ర



వెల్దండ (నిజం చెపుతాం) అక్టోబర్ 13 వెల్దండ మండల పరిధిలో పెద్దాపూర్ గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని రామ లింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో యువ శక్తి యువజన సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్న వ రాత్రుత్తోత్సవాలలో పూజలు అందుకున్న అమ్మవారు గ్రామ పూర్వ వీధిలో మహిళలు గ్రామ ప్రజలు కోలాటాలు భజన బతుకమ్మలతో అమ్మవారి శోభ యాత్ర నిర్వహించారు. యువ శక్తి యువజన సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారు చల్లని ఆశీస్సులు దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషంతో ఆయురారోగ్యాలతో చల్లని ఉండాలని అమ్మవారు ని ప్రార్థించారు.

# మానుకోట పట్టణంలో రద్దీని నియంత్రించ లేకపోతున్న ట్రాఫిక్ పోలీసులు

**- ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు ప్రయాణికులు రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే ట్రాఫిక్ తో యుద్ధం చేయవలసి వస్తుంది.**

**- ఒకవైపు రోడ్డుకు అడ్డంగా నిలబెట్టే ఆటోలు.**

**- మరొకవైపు భవన నిర్మాణ కార్మికులు మెయిన్ రోడ్లకు అడ్డంగా నిలబడి జరగరు.**

**- కొత్త బజారు నెహ్రూ బొమ్మ వద్ద నుండి రైల్వే స్టేషన్ వరకు విపరీతమైన రద్దీతో ఒకవైపు, మరొకవైపు ఇండియన్ బ్యాంక్ ముందు ద్విచక్ర వాహనాలతో రోడ్డుకు అడ్డంగా నిండి ప్రయాణికుల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బంది జరుగుతుంది.**

**- కోర్టు రోడ్డు మొదలుకొని రామ మందిరం వరకు రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు అమ్మేవారు, పండ్లు అమ్మే తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలతో నిండి ఉంటుంది.**

**- ఎమ్మార్వో ఆఫీస్ మొదలుకొని ప్రభుత్వ ఆసుపత్రి వరకు మెయిన్ రోడ్ లో వెళ్లాలంటే ఎక్కడ ఏ యాక్సిడెంట్ అవుతుందో అని భయాందోళన చెందవలసి వస్తోంది. రోడ్డుకు ఇరువైపు గప్పుప్ బండ్లు, పండ్ల దుకాణాలు, ఉండడం వల్ల ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం.**

**- ఇక పాత బజారు రైల్వే స్టేషన్ నుండి మొదలుకొని బస్ స్టాండ్ వరకు ప్రయాణికు లే కానీ, పాదాచారులు కానీ, ద్విచక్ర వాహనదారులే కానీ ప్రయాణించేయాలంటే యుద్ధ రంగంలో యుద్ధం చేసి గెలిచినట్టే అవుతుంది.**

**- ఇక రైల్వే అండర్ బ్రిడ్జి ఈవతల, అవతల వైపు ద్విచక్ర వాహనాలే కానీ, ఫోర్ వీలర్ సే కానీ వెళ్లి క్రాస్ తిరగాలనుకుంటే ఎక్కడ యాక్సిడెంట్ అవుతుందో అనే భయం. ఇక్కడ ట్రాఫిక్ పోలీసుల నియంత్రణ ఎప్పుడో ఒకసారి తప్ప అసలు ఉండదు.**

**- ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్ల, ట్రాఫిక్ ను కంట్రోల్ చేయలేకపోవడం వల్ల ప్రజలు ఈ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పలు సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.**

**- ఇప్పటికైనా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఈ ట్రాఫిక్ ఇబ్బందులపై కఠినమైన ఆంక్షలు పెడితే తప్ప పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పవని ప్రజా విమర్శ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు, పాత బజారు మెయిన్ రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రతరంగా ఉన్నా యని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని దుకాణదారుల ముందు లారీలు నిలపడం గంటల తరబడి దుకాణదారుల సరుకులను అన్లోడ్ చేయడం వలన మెయిన్ రోడ్లు బ్లాక్ అయి ప్రజలకు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు. రోడ్లకు ఇరువైపున ద్విచక్ర వాహనాలు నిలపటం కొన్ని బ్యాంకుల ముందు, హాస్పిటల్లో ముందు మెయిన్ రోడ్ల పక్కలకు ఆపడం వలన పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులుకలుగుతున్నాయి. ఇక ఆటోల విషయానికొస్తే ఎక్కడపడితే అక్కడ మెయిన్ రోడ్లపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడం, దింపడం వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నా యి. ఆటో వారిని కొద్ది పక్కకు జరగండి అని ప్రయాణికులు అడిగితే వారి తోటి గొడవ పడుతున్నారు. ఆటో యూనియన్ నాయకులను పోలీసు ఉన్నతాధికారులు పిలిపించి వారితో సంప్రదించి కొన్ని అడ్డాలను వారికి కేటాయిస్తే పట్టణంలో ఎక్కువ శాతం ట్రాఫిక్ ఇబ్బంది తొలగించినట్లు అవుతుందని పట్టణ ప్రజల అభిప్రా యం .పట్టణంలో కొత్త బజార్లో పాత బజార్లో కూరగాయల మార్కెట్లు ఉన్న కూడా రోడ్లమీద కూరగాయల, పండ్ల దుకాణాలు పెట్టి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు





కలగజేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉదయం డ్యూటీ కి రావడం, రోడ్ల మీద నిలబడటం ఒక్క ఆటోను కానీ, భవన నిర్మాణ కార్మికులను కానీ, పండ్ల దుకాణదారులనే కానీ, కూరగాయల వాళ్ళనే కానీ పక్కకు జరిపిన పాపాన పోవడం లేదు. ఇక ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ జీబులో కూసోని కుయ్ కుయ్ అనే హారం ఇచ్చుకుంటూ పోతున్నా కూడా రోడ్లకు అడ్డంగా నిలబడ్డ ఆటోలే కానీ, ద్విచక్ర వాహనదారులే కానీ, తీసిన పాపాన పోవడం లేదు. ఇలాంటి అప్పుడు ట్రాఫిక్ పోలీసులు ఉండి ఎందుకు? లేక ఎందుకు? ఈ ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రించాలి అని అనుకుంటే గంటల వ్యవధిలో పట్టణంలోని మెయిన్ రోడ్లు ట్రాఫిక్ నియంత్రణలో ఉండదా? ఉదయం రైల్వే ప్రయాణికులు పడే ఇబ్బందులు గమనిస్తే ఒకవైపు ఆటో వాళ్ళు, మరోవైపు హొటల్ వాళు ళ్ళ, రోడ్ సైడ్ పండ్ల దుకాణం దారులు, భవన నిర్మాణ కార్మికులు వీరందరినీ దాటుకుని ట్రైన్ ఎక్కాలి. కొన్నిసార్లు ఈ ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల ఫ్యామిలీ ల తోటి వెళ్లే ప్రయాణికులకు రైలు మిస్ కూడా అవుతున్నాయి. పట్టణంలోని పర్మనెంట్ దుకాణదారులు తమ సరుకులను దింపుకోవడానికి తమ దుకాణాల ముందే పెద్ద పెద్ద లారీలను ఆపడం వలన ట్రాఫిక్కు విపరీతమైన ఇబ్బంది జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణదారు లు తమ సరుకులను దింపుకోవాలి అంటే ఊరు బయట లారీలు ఆపి అక్కడ వారి సరుకులు దింపుకొని ఆటోలలో తమ దుకాణాలకు చేర వేసుకోవాలి.మరి ఈ పరిస్థితి మహబూబాబాద్ పట్టణంలో ఉందా? ఇలాంటి వాటిని ఎవరు నియంత్రించాలి. ఇది ట్రాఫిక్ పోలీసు వారి డ్యూటీ కాదా? అయ్యా! జిల్లా ఎస్పీ గారు?ఒక్కసారి మహబూబాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ ని పరిశీలించి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ట్రాఫిక్ నియంత్రణ జరగదని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రతి ఇంట్లో బిజెపి సభ్యత్వం పొందాలి

**- ఎంపీ డీకే అరుణ.**

**- పల్లెల్లో పాగా వేయాలి.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (నిజం న్యూస్)దేశ అభివృద్ధి,దేశ రక్షణ కోసం,సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఇంట్లో బిజెపి సభ్యత్వం పొందాలనీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పల్లెల్లో బిజెపి పాగా వేయాలని పాలమూరు ఎంపి డి కే.అరుణ పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట మండలం శేర్ణపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు,ప్రస్తుత పాలకులు రాష్ట్ర ప్రజలను మోసం చేశా రని అన్నారు. కాంగ్రెస్ పాలకు లు పేదలకు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి నేడు పేదల ఇళ్లను కులుస్తున్నారని విమర్శించారు.కానీ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభు త్వమేనని అన్నా రు.బిజెపిని ఆదరించి ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సభ్యత్వము చేయాలని కోరా రు.ప్రతి ఒక్క నాయకుడు రేపు జరగబోయే స్థానిక ఎలక్ష న్లలో పదవులు కావాలంటే ప్రతి ఒక్కరు 100 నుంచి 200 మధ్యలో ప్రతి ఒక్కరు సభ్యత్వం నమోదు చేయాలని అన్నారు. 8800002024 నెంబర్ కి మిస్ కాల్ ఇచ్చి సభ్యత్వము నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరకీ ఉండాలి ::

శేర్ణపల్లిలో గ్రామంలో బిజెపి సభ్యత్వం ప్రారంభించక ముందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గా మాతకు డి కే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,సభ్యత్వకన్వీనర్ ,పార్లమెంట్ కన్వీనర్ నర్సన్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, మండల అధ్యక్షుడు బైరంకొండసాయిబన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గణప,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్, మండల నాయకులు రామకృష్ణ, ఎడీవెల్లి నారాయణ రెడ్డి,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (నిజం న్యూస్) జిల్లా కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని సింగర్ బేస్ వీధిలో వెలసిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శక్తి పీఠం లో దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో శనివారం ఆశ్వయుజ నవమి పురస్కరించుకొని శక్తిపీఠం అధిష్టాన దేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ దుర్గా దేవిగా దర్శనమిచ్చారు . ఉదయం అమ్మవారికి అభిషేకం,అర్చన, ప్రముఖ యజుర్వేద స్మార్త పండితులు శ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి ఆధ్వర్యంలో శక్తి పీఠం కుటుంబ సభ్యులు కుమ్మరి రవి దంపతులచే నిర్వహిం చారు. తదుపరి శ్రీ దుర్గా దేవీ హోమము , మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం మహిళా భక్తులచే శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి వడి నింపు కార్యక్రమము నిర్వహించారు. తదుపరి జ్ఞానయజ్ఞంలో భాగంగా శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ స్వామి శాంతానంద్ పురోహిత్ చే ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అమ్మవారికి మహా మంగళ హారతి నిర్వహించారు. దూల్పేట్ ఎస్ ఎస్ కె సమాజ్ అంబ భవాని దేవాలయంలో అమ్మవారు శుక్రవారం మధురై మీనాక్షి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



# చెన్నారం గ్రామంలో నూతన ఫోటో స్టూడియో ను ప్రారంభించిన సత్య శీలారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం) చెన్నారం గ్రామంలో బంకల ధనంజనేయులు నూతన ఫోటో స్టూడియో ను ప్రారంభించడానికి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి చేతుల మీదుగా రూబెన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగింది గ్రామానికి ఆయన రాకతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు మొదటినుంచి తనతో పాటు రాజకీయంగా ప్రయాణం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యం,పర్వతాలు, రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, బాధపెల్లి సురేష్ గౌడ్, గుంటి సురేందర్ కోడిగంటి రామచందర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శనివిళ్ళ భాస్కర్ రెడ్డి బంకల శాంతయ్య, ఆవుల పవన్, బందెల రవి, కిల్ల బీరయ్య, మోయిన్, బంకల గిరిబాబు, బంకల రాములు, సి మహేష్, కె శివ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ టిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, ( నిజం చెబుతాం )ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అలాగే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని రాష్ట్ర బి ఆర్ ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని మ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడిలక్ష్మా రెడ్డి ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

# ఘనంగా దసరా ఉత్సాహాలు



చెన్నారావుపేటరిపోర్టర్ అక్టోబర్ 13(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో శ్రీ క్రోధి నామ సంవత్సర దక్షిణాయనం శరదృతు అశ్విజమాసం శుక్లపక్షం శనివారం విజయదశమి శ్రవణ నక్షత్రం దసరా వేడుకల సందర్భంగా సాయంకాలం గ్రామంలో దసరా ఉత్సవాలు ఘ నంగా జరిగాయి. గ్రామ ప్రజలు అందరూ కోరుకునేది చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీ మంచితనమే, చివరికి విజయం సాధిస్తుందని, ఇదే మనకి దసరా గుర్తు చేస్తుందని తెలియజేశారు. తెలంగాణ గుండెలోన నిండా అయినా పండుగ అనంతరం కూస కుమారస్వామి, మహేశుడి మస్తకము తెగి పడ్డ దసరా దశ కంటోడేల మీద కూలిపడ్డ దసరా అర్జునుడికి విజయం అందించిన దసరా పాల కడలి అమృతాన్ని చిందించిన దసరా అనంతరం అర్చకులు గణేష్ శాస్త్రి జమ్మి చెట్టు స్పర్శనం, జయమస్తు, దసరా పాలపిట్ట, దర్శనం, శుభమస్తు, దసరా శమీ( జమ్మి) పూజ కార్యక్రమం జమ్మి చెట్టు, వద్ద ఘనంగా జరిగింది. విజయదశమికి చిహ్నం జమ్మి ఆకు ప్రాధాన్యతకు ప్రజలు ఎక్కువగా మంచి జరగాలని ఆశ్వ యుజ, మాసంలో శరదృతువులు, ప్రారంభమై వర్షాలు వెలిసి ఆకాశం నిర్మలంగా ఉంటూ రాత్రిళ్ళు శరత్ చంద్రుడు స్పష్టంగా దర్శనమిస్తాడు వాతావరణం చాలా అనుకూలంగా, ఉండాలని కోరుకుంటూ, దసరా శక్తి, ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూస సుదర్శన్, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, తోట రమేష్, పెంతాల తిరుపతి, కూస రాజయ్య, పెండ్లి మల్లయ్య, కూస రవికుమార్, ఉప్పుల దేవేందర్, అరిగల మల్లయ్య, ఎరుకల రాజు, కూస సాయిబాబు, చాపల మధుకర్, నెలిగొండ సూరయ్య, నాగల్లీ సాంబయ్య, యూత్ అధ్యక్షుడు కూస రాజశేఖర్, పెండ్లి రాజ వర్ధన్, గడ్డం సాయిలు, దామరుప్పుల కుమారస్వామి, శేఖర్ కూస కరుణాకర్, వీరమల్ల మహేందర్, కేశపాక మల్లయ్య, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## మాధవనగర్ లో దసరా వేడుకలు

చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 13(నిజం చెపుతాము )చెన్నారావుపేట మండలంలోని ఎల్లాయిగూడెం మాధవనగర్ కాలనిలో శ్రీ క్రోధి నామ సంవత్సర దక్షిణాయనం శరదృతు అశ్విజమాసం శుక్లపక్షం శనివారం విజయదశమి శ్రవణ నక్షత్రం దసరా వేడుకల సందర్భంగా సాయంకాలం గ్రామంలో దసరా ఉత్సవాలు ఘ నంగా జరిగాయి. గ్రామ ప్రజలు అందరూ కోరుకునేది చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీ మంచితనమే, చివరికి విజయం సాధిస్తుందని, ఇదే మనకి దసరా గుర్తు చేస్తుందని తెలియజేశారు. తెలంగాణ గుండెలోన నిండా అయినా పండుగ అనంతరం మహేశుడి మస్తకము తెగి పడ్డ దసరా దశ కంటోడేల మీద కూలిపడ్డ దసరా అర్జునుడికి విజయం అందించిన దసరా పాల కడలి అమృతాన్ని చిందించిన దసరా అనంతరం అర్చకులు గణేష్ శాస్త్రి జమ్మి చెట్టు స్పర్శనం, జయమస్తు, దసరా పాలపిట్ట, దర్శనం, శుభమస్తు, దసరా శమీ( జమ్మి) పూజ కార్యక్రమం జమ్మి చెట్టు, వద్ద ఘనంగా జరిగింది. విజయదశమికి చిహ్నం జమ్మి ఆకు ప్రాధాన్యతకు ప్రజలు ఎక్కువగా మంచి జరగాలని ఆశ్వ యుజ, మాసంలో శరదృతువులు, ప్రారంభమై వర్షాలు వెలిసి ఆకాశం నిర్మలంగా ఉంటూ రాత్రిళ్ళు శరత్ చంద్రుడు స్పష్టంగా దర్శనమిస్తాడు వాతావరణం చాలా అనుకూలంగా, ఉండాలని కోరుకుంటూ, దసరా శక్తి, ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గ్రామ పెద్దలు మహిళలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం అక్టోబర్ 13 (నిజం చెపుతాం) గోదావరిఖని 6 డివిజన్ లో గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో..నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలన్నీ ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులు,రాజ్ ఠాకూర్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పథకాలు,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ అందుబాటులో సమాచారం ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలన్నీ ప్రారంభించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ 6 గ్యారంటీలలో మహిళలకు బస్సు ఫ్రీ,500 రూపాయలకే గ్యాస్, రైతులు రుణమాఫీ,ఆరోగ్యశ్రీ,200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం మొక్కల ఉచిత పంపిణీ కార్యక్రమం

రామగుండం అక్టోబర్ 13 (నిజం చెపుతా%శీ%) తేది: 14-10-1024, సోమవారం, ఉదయం11.00 గంటలకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులకు (ప్రెస్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా) ఉచితంగా ఎర్రచందనం చెట్ల పంపిణీ కార్యక్రమం కలదు. నిస్వార్థ సేవ చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ నిజాలను నిర్భయంగా, నిజాయితీగా తెలియజేసే గొప్ప పని చేస్తున్న పత్రికా విలేకరులలో అనేక మంది ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, భవిష్యత్తులో వారి కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం ఎర్రచందనం మొక్కలు, బయ్ బ్యాక్ అగ్రిమెంట్ తో ఉచితంగా ఇస్తున్నాము.ఈ సందర్భంగా వారికి రూ.4,50,000/-ఒక్క మొక్కకు అగ్రిమెంట్ కూడా కే పీ ఎన్ ఎంటర్ప్రైజెస్ తరపున అందజేయడం జరుగుతుంది.కావున మీరు ఈ కార్యక్రమానికి విచ్చేసి, మొక్కలను తీసుకోగలరని మా మనవి.

# ప్రభుత్వ ఉద్యోగము సాధించిన వల్లాల కళ్యాణి

## - కన్న తండ్రి కల నెరవేర్చిన కూతురు.
## -కష్టపడితే సాధించలేనిది ఏది లేదు.




మహబూబాబాద్,నిజంచెపుతాం,అక్టోబర్,13:మహబూబాబాద్ జిల్లా,గాంధీపురం గ్రామానికి చెందిన వల్లాల కళ్యాణి తండ్రి బిక్షం ప్రభుత్వ ఉద్యోగము సెకండరీ గ్రేడ్ టీచర్ జాబ్ సాధించి శనివారం తెలంగాణ విద్యశాఖవారి అందించిన నియామక పత్రం అందుకున్నారు.కష్టపడి ఇష్టంగా ప్రయత్నిస్తే ఏమైనా సాధించవచ్చని కళ్యాణి నిరూపించారు.ప్రస్తుతం విడుదలైన డి.సి.సి లో 108 వ,ర్యాంకు సాధించారు.కన్నతండ్రి కలను నెరవేర్చిన కూతురు అన్ని గ్రామస్తులు అభినందించినారు.గ్రామ ప్రజల ప్రోత్సాహంతో వారి సహకారంతోనే విజయం సాధ్యమైందని కళ్యాణి తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు మహబూబాబాద్ మండలవాసులు,గ్రామస్థులు,స్నేహితులు, బంధువులు మరియు గురువులు కళ్యాణి నికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

## - సీపీ రామగుండం
## - కమీషనరేట్ లో ఆయుధ, వాహన పూజలు



రామగుండం అక్టోబర్ 13, (నిజం చెపుతా%శీ%)విజయదశమి పండుగ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ ల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ అన్ని రంగాలలో అగ్రభాగంలో ఉండాలని కోరుతూ.. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్,(ఐజి) ఆకాంక్షించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో పోలీస్ కమీషనర్ ఆయుధ పూజ,వాహన పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని అన్నారు.సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పూజా కార్యక్రమాలలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,సుందర్ రావు,ఆర్ ఐ లు దామోదర్,మల్లేశం, వామన మూర్తి, సంపత్,శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఎస్ఐ,ఆర్ఎస్ఐ లు, డ్రైవర్లు,స్పెషల్ పార్టీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులపై క్రిమినల్ కేసు పెట్టాలి

## - కెడల ప్రసాద్




వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 13 నిజం చెపుతా%శీ% వరంగల్ దేశాయిపేటలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చిన గుర్తు తెలియని దుండగులపై క్రిమినల్ కేసు పెట్టాలని అఖిల భారత మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కెడల ప్రసాద్ డిమాండ్ చేశారు. క్రీడల ప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని గుర్తి తెలియని దుండగులు కూల్చి వెయ్యడం అవమానుష చర్య అని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ద్వసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విగ్రహాన్ని కూల్చిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కెడల ప్రసాద్ మరియు జ్యోతిరావు పూలే అభిమానులు డిమాండ్ చేయడం జరిగింది

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి బాల్యమిత్రులు ఆర్థిక సాయం



చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 13(నిజం చెపుతాము ) చెన్నారావుపేట.సిద్దార్థ విద్యా సంస్థల 2004 పదవ తరగతి, మిత్ర బృందం,మా తోటి మిత్రుడు మండల రమేష్ తండ్రి మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో,బైక్ ఆక్సిడెంట్ తో మరణించారు.ఆ కుటుంబానికి పదవ తరగతి మిత్ర బృందం పరామర్శి%శీ%చి రమేష్ కుటుంబానికి 26500/- ఆర్థిక సహాయం అంద చేయడం జరిగిందివారు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులందరికీ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుంకరి సంతోష్ రెడ్డి,మొగిలి వెంకటరెడ్డి,కడారి రమేష్,పోలపోయిన పవన్,ఆయాస్,బోదాసు పూర్ణచందర్,దయ్యాల సదానందం,పల్లకొండ కుమారస్వామి,ఆరే రాజు,ఫయాస్,అరుణ్ రాజు,కేంచ అనిల్,కుండే నరేష్,చిట్టె కుమార్,మేకల రాజశేఖర్,కొంకాల గౌతమ్,సిద్ద రమేష్,చీర రమేష్,హంస రమేష్,గుంజే అశోక్,బానోత్ మోహన్,బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు

## - తండాలో ప్రతిభావంతులైన విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహకారం
## - విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13,( నిజం న్యూస్). మహబూబాబాద్ నియోజకవర్గంలోని నెల్లికుదురు మండలంలో దసరా పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని, పంతుల తండాలో 10వ తరగతిలోపు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా చదరంగం, క్యారమ్, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలు నిర్వహించినట్లు గణేష్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భద్రు తెలిపారు. ఈ పోటీలు స్వచ్ఛంద సంస్థలు - కే.వి.ఎల్. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సురేష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ శాస్త్రవేత్త మోహన్ సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేవీఎల్ ఫౌండేషన్ ఫౌండర్ బి.సురేష్ విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీ, అవార్డు సర్టిఫికెట్, నోటుబుక్స్ బహుమతులు అందజేసి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈజీయిస్ ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య రవి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సంస్థల సభ్యులను అభినందించారు.కేవీఎల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సురేష్ మాట్లాడుతూ, "మా తండా విద్యార్థులకు అన్ని విధాలా తోడుగా ఉంటామనీ, విద్యలోను, ఇతర రంగాలలోను వారి ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.శాస్త్రవేత్త మోహన్, ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తమ తండా విద్యార్థుల శ్రేయస్సు కోసం అన్ని విధాలుగా అండగా నిలుస్తారని, వారికి విద్య వ్యక్తిత్వ వికాసం పరంగా మరింతచేయూతనిచ్చేదిశగాఎల్లప్పుడూసహాయపడుతామని సురేష్తెలియజేశారు.బహుమతులు అందుకున్న విద్యార్థులు: భూక్య నవీన్, బాణోత్ నరేష్, భూక్య చరణ్, బాణోత్ ఇందు, భూక్య మహేష్, అంగోతు వివేక్, భూక్య రిషిత, బోడ హారిణి, గుగులోత వెంకన్న, తదితరులు. మొత్తం 23 మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బోడ భద్రు, బాణోత్ నరేష్, బోడ అభినవ్, బోడ ఆకాంక్ష, బోడ హారిక, బాణోత్ దేవ్ సింగ్, బాణోత్ నితిన్, భూక్య అనిల్, బోడ వీరన్న, భూక్య గణేష్, భూక్య సౌందర్య, తదితరులు పాల్గొన్నారు.

# కురవి పెద్ద చెరువులో మొదలైన దుర్గాదేవి నిమజ్జనం



కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,13: కురవి బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా దేవి విగ్రహానికి 9 రోజులపాటు పూజలు నిర్వహించి,ఆదివారం కురవి పెద్ద చెరువులో దుర్గాదేవి నిమజ్జనం చేశారు.మొట్టమొదటగా సాంప్రదాయం ప్రకారం బస్టాండ్ ఎదురు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న దుర్గామాతకీ ప్రత్యేక పూజలు నిర్వహించి,కమిటీ సభ్యులు దేవి విగ్రహాన్ని నిమజ్జనంచేయడం జరిగింది..అనంతరం అమ్మవారికి వీడుకోలు పలికారు.తదుపరి నిమజ్జనం కావించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్, గంగరబోయిన కృష్ణ,డాక్టర్ శ్రీనివాస్, దేవి మాత కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నైట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహణ కోసం రూ.27వేలు ఆర్థిక సహాయం





కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 13: కురవి మండలంలోని పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన దుర్గామాతమండపంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన,కురవి గ్రామానికి చెందిన ప్రముఖ దంతవైద్యనిపుణులు,కాంగ్రెస్ పార్టీ మండల యువజనవిభాగం నాయకులు డాక్టర్ దడిగల శరత్.కురవియూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహణ కోసం రూ.27వేలు ఆర్థిక సహకారాన్ని అందజేసిన్నారు.ప్రముఖ దంతవైద్య నిపుణులు డాక్టర్ శరత్,వారి సోదరులు బిందు,భరత్ లను నిర్వాహక కమిటీబాధ్యులు సత్కరించిన్నారు.

# పేద గిరిజనులకు బిస్కెట్ జ్యూస్ ఎస్సై సతీష్ చేతుల మీదుగా పంపిణి







కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,13:ఎన్.జి.ఓ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో వికాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని లింగ్యాతండా(కె) గ్రామంలో పేద గిరిజనులకు బిస్కెట్ జ్యూస్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కురవి ఎస్సై సతీష్ ముఖ్యఅతిధిగా పాల్గొని నీరు పేద కుటుంబాలకు బిస్కెట్ ప్యాకెట్, జ్యూస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులుబాదావత్.రఘునాయక్,యుగంధర్,వెంకన్న,బాలాజీ,జై.రాములు,బి.విఠల్,చందు మదన్,సునీల్,వినోద్,అఖిల్,మాజీ అధ్యక్షులు బానోతు.రవి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,13: కురవి మండలంలోని జుజుర్ తండా గ్రామపంచాయతీకి చెందిన,బిఆర్ఎస్ నాయకులు ధారవత్ తిరుపతి మనుమరాలు చెవులు కుట్టించుట వేడుకలు కురవి మండల కేంద్రంలోని హెూం ఫంక్షన్ హాల్లో జరుగగా బిఆర్ఎస్ నాయకులు హాజరయి ఆశీర్వదించారు.సీరోల్ మండలం తాళ్లసంకీస గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కలమ్మ మనుమరాలు చెవులు కుట్టించుట వేడుకలు కురవిలోని ఈశ్వరసాయి ఫంక్షన్ హాల్లో జరుగగా బిఆర్ఎస్ నాయకులు చిన్నారిని ఆశీర్వదించిన్నారు.ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,ఎస్టీ సెల్ కురవి మండల అధ్యక్షుడు బాణోత్ రాము, రాచగొల్ల సత్యనారాయణ,తీర్ప నాయక్,లచ్చిరాం నాయక్,శ్రీరామ్ నాయక్,చంద్రు నాయక్,విజయ్,రాజు తదితరులు హాజరయ్యారు.

# ఫోటోగ్రాఫర్ యూనియన్ జిల్లా కార్యవర్గంలో ఇద్దరికి చోటు



గార్ల, అక్టోబర్ 13, నిజం న్యూస్: గార్ల మండల ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ యూనియన్ నుండి జిల్లా కార్యవర్గానికి జిల్లా ఉపాధ్యక్షులుగా కాముని శ్రీనివాస్, కార్యవర్గ సభ్యునిగా బాణోత్ సైదులు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కృష్ణతార ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వారి ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల కార్యవర్గానికి వారు ధన్యవాదాలు తెలిపారు. వారిపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తామని, ఫోటోగ్రఫీ అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు బల్లెం దుర్గ ప్రసాద్, కార్యదర్శి బాణోత్ శ్రీరామ్, కార్యదర్శి రావూరి ప్రశాంత్, నాయకులు జంజీరాళ్ల భాస్కర్, వంగురి అశోక్, బి ప్రశాంత్, వీరన్న, వీరు నాయక్, ఈజస్, రమేష్, రమేష్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదన చారి కి శుభాకాంక్షలు తెలిపినఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13, ( నిజం చెబుదాం) ఆదివారం శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

## చిలుక నగర్ డివిజన్లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( నిజం చెపుదాం) చిలుకా నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా అలయ్, బలయ్ కార్యక్రమం ఆదివారం ఉదయం చిలుకా నగర్ లోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగనాడు సాధారణంగా అందరూ ఇంట్లో ఉంటారు. తర్వాత రోజు కుల బంధువులను కలిసేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కలుసుకున్న సందర్భంగా పరస్పర ఆత్మీయాభిమానాలు చాటుకుంటూ పద్మశాలి కుల బంధువులు కౌగిలించుకుని అలయ్ బలయ్ చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు . పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మొదటిసారి నిర్వహించిన అలయ్ బలయ్ ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో దాసరి కృష్ణ నేత, గూడ శ్రీశైలం నేత, సకినాల ప్రసాద్ నేత, దేవసాని బాలచందర్ నేత, వద్దేపల్లి కిషోర్ నేత, బెజగం శ్రీనివాస్ నేత, పుట్టపర్తిని నర్సింగ్ నేత, బోడ విద్యాసాగర్ నేత, స్తుంది పెండం నాగార్జున నేత, సకినాల చందు నేత, తాళ్ల శ్రీనివాస్ నేత, దాస్ నేత, రమేష్ నేత, కోడెం రమేష్ నేత,నాగరాజు నేత, శివకుమార్ నేత, శేఖర్ నేత, భాస్కర్ నేత, పాము ఆంజనేయులు నేత, సభస్ సతీష్ నేత తదితరులతోపాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శిల్పారామం లో ముగిసిన బతుకమ్మ దసరా ఉత్సవాలు అలరించిన కూచిపూడి నృత్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, ( నిజం చెబుదాం ) ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ దసరా ఉత్సవాలు ఆదివారం తో ముగిసాయి. ఆదివారం రాగ రస తరంగిణీ నాట్య గురువు ఉమా మహేశ్వరి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. అంబపరాకు, రంగపూజ, పుష్పాంజలి, బాలగోపాలా, కల్యాణ రామ, దేవా దేవం భజే, జావళి, ఇదిగో భద్రరి, పరమపురుషుడు, జానకి , అన్నమయ్య కీర్తనలు, శివతాండవం, మంగళం అంశాలను నీలిమ, మహతి , సాయి శృతి, సమీక్ష, రియన్షిక, స్నిగ్ధ, సాహితి, శ్రీలక్ష్మి,శ్రావ్య మల్లికా, యుక్త శ్రీ, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మి కారుణ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## హరిహర క్షేత్రంగా విరాజిల్లుతుందన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, ( నిజం చెబుతాం ) శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం హరిహర క్షేత్రం చిలుకానగర్ లో శనివారం విజయదశమి దసరా పండుగ శుభ సందర్భంగా బ్రాహ్మణోత్తములో నిర్ణయించిన శుభముహూర్తాన చిలుకేశ్వర స్వామివారి మూలవిరాట్టు శంకుస్థాపన ఉపాలయాల యంత్ర ప్రతిష్ట కార్యక్రమము భక్త మహాశయుల సమక్షంలో చిలుక నగర్ శివాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగినది ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బనాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి మూలవిరాట్ శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అలాగే గ్రామ పెద్దలు, చిల్కానగర్ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ కన్వీనర్ గోనె శ్రీకాంత్ కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, బురుగుల రమేష్ గౌడ్, బోడ విద్యాసాగర్, ఆడెపు అంజయ్య, షామీర్పేట చంద్రయ్య, బలరాం , మాస శేఖర్ , జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్ , సంగి స్వామి యాదవ్, గౌరయ్య, గ్రామ పెద్దలు భక్తులు పూజలో పాల్గొనడం జరిగింది,

## పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా "ఆశ్రయ సేవా సొసైటీ" ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### - బోనకల్ పోలీస్ శాఖ వారి సహకారంతో తేదీ: అక్టోబర్ 21 సోమవారం




బోనకల్, అక్టోబర్ 13. నిజం చెపుతాం:పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అక్టోబర్ 21న ( సోమవారం) "ఆశ్రయ సేవా సొసైటీ" ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వన్ సహకారంతో నిర్వహించే మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ను బోనకల్ ఎస్సై కడగండ్ల మధు బాబు,ప్రెస్ క్లబ్1 అధ్యక్షులు దేగల వేలాద్రి లు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో "ఆశ్రయ సేవా సొసైటీ" వ్యవస్థాపకులు ఇరుగు నవీన్,తగరం రమేష్,ఆర్ఎంపీ ఘనపరపు మురళి పాల్గొన్నారు. అనంతరం ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని,అత్యవసర పరిస్థితుల్లో దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలను నిలబెడుతుందని అన్నారు. మండల యువత రక్తదాన శిబిరంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## దుర్గామాత సన్నిధిలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం

### - బతుకమ్మలతో కోలాటం ఆట



బోనకల్, అక్టోబర్ 13. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని సత్యసాయి కోలాట బృందం చే మహిళా భక్తుల కోలాటం,లక్ష్మీపురం గ్రామ రామాలయం లో సత్యసాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినదుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అదే గ్రామానికి చెందిన భక్తులు కోలాటంతో అలరించారు. గ్రామంలోని అమ్మవారి విగ్రహాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి సన్నిధిలో భక్తి పాటలకు కోలాటం ఆడటం,అమ్మవారి సన్నిధిలో దీపాలతో అలంకరించి ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటుచేసి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం నిజంగా చాలా సంతోషాన్ని కలిగించింది. తొమ్మిది రోజులు దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించి చివరి రోజు న గ్రామంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఎంతో గొప్పగా, కనుల పండగ సాగింది. భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను కొనసాగించారు. అనంతరం గ్రామ చెరువులో నిమజ్జన కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ధర్మకర్త కిలారి రామకోటేశ్వరరావు, పురోహితుడు మేడేపల్లి రామకోటయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామారావు, యూత్ మండల నాయకులు గౌతమ్, గ్రామ ఉపసర్పంచ్ గుడ్డురి ఉమ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ మల్లికార్జునరావు, సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్డూరి వెంకట నరసయ్య, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమైని సన్మానించిన ఆర్ కృష్ణయ్య యూత్ రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ



తల్లాడ అక్టోబర్ 13 (నిజం చెప్తాం)...... ఈరోజు సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమై దయానంద్ ఆంధ్ర ప్రదేశ్ మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అను చర్యలు ఎస్సీ ఎస్టీ బీసీ రాష్ట్ర విద్యార్థి సంఘ కార్యదర్శి మోదుగు బాలకృష్ణ సత్తుపల్లి శాసనసభ్య నియోజకవర్గ పర్యటిస్తున్న శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో పూలమాలతో సన్మానించడం జరిగినది ఆర్ కృష్ణయ్య మాకు ప్రధాన అను చర్యలుగా ఉన్న బాలకృష్ణ ఆయన ఆదేశాల మేర సత్తుపల్లి శాసనసభ్యులు ను ఈ కార్యక్రమంలో కలవడం జరిగినది అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి మరియు ఎస్సీ కుల సంఘ నాయకులు బిసి కుల సంఘ నాయకులు తదితరులు యొక్క సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయటం జరిగినది

## మృతి చెందిన ఆదివాసి విద్యార్థుల కుటుంబాలను.. పరామర్శించిన జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు.. పాయం



చర్ల అక్టోబర్ 13 (నిజం న్యూస్) మండలంలోని గన్నవరం గ్రామంలో శనివారం బతుకమ్మ నిమగ్న వేడుకల్లో మృతి చెందిన ఆదివాసి యువకులు గట్టుపల్లి జంపయ్య సోయం మహేందర్ విద్యార్థి వారి యొక్క మృతి పట్ల స్మశాన వాటికల్లో సంతాప వ్యక్తం చేసి వారి కుటుంబాలను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పరామర్శించారు మృతులకు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి యువకుల మృతికి ప్రధాన కారణం అయిన సంబంధిత రెవెన్యూ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ శాఖ పంచాయతీ సెక్రెటరీ ముఖ్య బాధ్యులుగా ఉన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఉన్నతాధికారులు ముఖ్యంగా ఏజెన్సీలో ఆదివాసులకు ఏజెంట్ గా పనిచేస్తున్న ఐటీడీఏ పీవో బతుకమ్మ వేడుకల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడీవో ఎంఆర్ఓ పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తీసుకొని మృతి చెందిన రెండు కుటుంబాల ఆదివాసీలకు తగు న్యాయం చేయాలని లేనిచో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు..రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం చెంది అమాయక ఆదివాసీల ప్రాణాలను బలిగొన్న అధికారులపై ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటారు అని సూటిగా ప్రశ్నించారు ఈ యొక్క సమావేశంలో సీనియర్ లాయర్ పర్షిక సోమరాజు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబాకు విప్లవ జోహార్లు న్యూడెమోక్రసీ

### - భారత విప్లవోద్యమానికి ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మరణం తీవ్ర బాధాకరం




నిజం చెపుతాం న్యూస్ అక్టోబర్ 13 తిరుమలాయపాలెం,,హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం జరిగింది. ఆయనను కేంద్ర బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా నాగపూర్ జైల్లో అండా సెల్ లో నిర్బంధించి, కనీస వైద్య సౌకర్యాలు కూడా కల్పించకుండా నియంతృత్వ ధోరణితో ఇబ్బందులకు గురి చేసింది. ఈ మధ్యనే కోర్టు ఆయన పై ఆరోపించిన కేసును కొట్టివేస్తు ఆయనను నిర్దోషిగా విడుదల చేయడం జరిగింది. జైలు నుంచి బయటికి వచ్చినా కొద్ది రోజులలోనే గుండె సంబంధిత చికిత్స పొందుతూ మరణించడం చాలా బాధాకరం. దురదృష్టకరం. ఆయన ఒక పక్క ప్రొఫెసర్ గా తన వృత్తిని కొనసాగిస్తునే, వామపక్ష మేధావిగా ఎన్నో ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగించారు. ప్రజల హక్కులపై, ఆదివాసీల హక్కులకై నిరంతరం ఉద్యమించిన అభ్యుదయవాది. అలాంటి ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. ఆయన మృతి పట్ల %జూ×(మీా%) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటి తీవ్ర సంతపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తున్నాయి

## తల్లిజ్ఞాపకార్థం ..కుమారుడు వితరణ..

చర్ల అక్టోబర్ 13 (నిజం న్యూస్ ) పసుపులేటి కొండలరావు ( స్టోర్ కొండలరావు ) సతీమణి స్వర్గీయ సూర్యకాంతం వర్ధంతి సందర్భంగా చర్లకు చెందిన ప్రస్తుతం లండన్ లో వైద్యులుగా స్థిరపడిన వారి కుమారుడు, కోడలు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మిత్రవింద దంపతులు వన వాసీ కళ్యాణ పరిషత్ విద్యార్థులకు నెలకు సరిపడా కిరాణా, ఇతర నిత్యావసర సరుకులను శనివారం సూర్యకాంతం వర్ధంతి సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ బాధ్యులకు సరుకులను అందచేసినారు. డా. రామకృష్ణ - డాక్టర్ మిత్రవింద దంపతులు, వారి కుమారులు భువన్ కృష్ణ, నిర్మల్ కుమార్ లకు వనవాసి కళ్యాణ పరిషత్ యాజమాన్యం ధన్యవాదముల తెలిపారు . కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ మహిళా సహ ప్రాంత ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, కమిటి ఉపాధ్యాయులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్, మహిళా ప్రముఖ్ బందా స్వరూప రాణి పాల్గొన్నారు

## బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎంపీపీ



తల్లాడ అక్టోబర్ 13(నిజం న్యూస్):- తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో బీసీ కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పూలతోనే పూజించే అరుదైన పండుగ ఈ బతుకమ్మ పండుగని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ తొమ్మిది రోజులు మహిళలు భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఇంతా వైభవంగా జరిపించి ఆ దుర్గామాతను వివిధ రూపాలలో కొనియాడి ఆ మాతా కృప కటాక్షాలకు పాత్రులయ్యారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు,యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన బీపీ నాయక్



బోనకల్, అక్టోబర్ 13. నిజం చెపుతాం: ఇటీవల విదేశీ పర్యటన ముగించుకొని మన మధ్యకి వచ్చిన ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ని, వారి సతీమణి నందిని విక్రమార్క మల్లు ని శనివారం నాడు మధిర క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా వారికి విజయదశమి శుభాకాంక్షలు అందజేశారు. పండుగ సందర్భంగా అమ్మకు కాంచీ పట్టు చీరను బహుకరించి వారి పట్ల తన ఆప్యాయతను, తెలుగు సాంప్రదాయ విలువలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో , బోనకల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ధనుష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్ష ఫలితాలలో విజయం సన్మానించిన మధిర మహిళా అధ్యక్షురాలు రమ,వెంకటేశ్వర్లు



బోనకల్, అక్టోబర్ 13. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన మైనార్టీ యువకుడు. తెలంగాణ ప్రభుత్వం. నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ఫలితాలలో, ఉత్తీర్ణత సాధించిన షేక్ యాక్ష. యాక్ష ది మొదటి నుంచి నిరుపేద కుటుంబం, ఆ కుటుంబంలో పుట్టి అత్యున్నత చదువులు చదివి తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన యాక్ష కు రావినూతల. కాంగ్రెస్ పార్టీ పక్షాన. సన్మానించడం జరిగింది. ఈ సన్మన కార్యక్రమంలో మధిర డివిజన్ మహిళ అధ్యక్షరాలు చేబ్రోలు రమ, గ్రామ అధ్యక్షుడు.వట్టి కుంట్ల రామకృష్ణ. కాంగ్రెస్ పార్టీ.మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు. మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ జమలు ద్దీన్..( బుజ్జి) ఆవునూరి. సత్యనారాయణ. షేక్ బాబా. షేక్ నాగుల్ మీరా. హేమూన్.. గోవింద్ శ్రీపాటి. నాగరాజు. తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు..

## హైదరాబాద్ టు ఖమ్మం హైవే నుంచి వస్తుండగా కారు బోల్తా ముగ్గురికి తీవ్రగాయాలు



పాలేరు: కూసుమంచి న్యూస్ అక్టోబర్ 13(నిజం చెపుతాం) కూసుమంచి మండలం జిల్లా చెరువు సమీపంలో నేషనల్ హైవేపై ఆదివారం కారు బోల్తా కొట్టింది స్థానికులు కారులో ఇరుక్కున్న ముస్లిం దంపతులను బయటకు తీశారు ఇమామ్ గా ఉన్న మెయినుద్దిన్ అలి (57)అక్కడికక్కడే మృతి చెందాడు క్షతగాత్రులను ఖమ్మంలోని అజీజ్ గల్లికి చెందిన వారిగా గుర్తించారు హైదరాబాదులో ఓ వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది

## ఎమ్మెల్యే కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన నందిమల్ల శ్యామ్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం) ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ కుమార్ 23వ వార్డు కౌన్సిలర్

# దసరా జమ్మి పూజ లో పాల్గొన్న ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 13 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి: దసరా జమ్మి పూజా కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మీ కాంత్ రెడ్డి మహేశ్వరం నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ గంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, మాజీ చైర్మన్లు నిమ్మగూడెం సుధీర్ గౌడ్, సుదర్శన్ యాదవ్, కాకి కుమార్ ముదిరాజ్, మునగపాటి నవీన్, గ్రామ పెద్దలు కరోల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఆనందం, సూర్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ కరోల్ల రాజేష్ ముదిరాజ్ ,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హ్యాపీ దసరా సీఎం గారు..



షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు రవితేజ,(చిన్న )లినిజం చెపుతాం న్యూస్ లిరంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రవితేజ(చిన్న ) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దసరా శు భాకాంక్షలు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కలుసుకున్న రవితేజ ముఖ్యమంత్రి కి స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిని స్వయంగా కలిసే విధంగా అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు..

# అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి




మహేశ్వరం, అక్టోబర్ 13 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి: ప్రతి ఏటా నిర్వహించే అలై బలై కార్యక్రమంలో బడంగ్పేట్ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే అలైబలై కార్యక్రమానికి తెలంగాణలో ఒక మంచి గుర్తింపు తీసుకురావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా అలై బలై కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం సంతోషకరమని ఆమె తెలిపారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరుపుతున్న అలైబాలై కార్యక్రమం ఒక మంచి గుర్తింపును తీసుకువస్తుందని ఆమె సంతోషం వ్యక్తపరిచారు.

# మధుసూదన్ చారి గారికి దసరా మరియు జన్మదిన శుభాకాంక్షలు



నిజం చెపుతాం షాద్ నగర్ తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సి మధుసూదన చారి గారికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ శు భాకాంక్షలు తెలియజేశారు. అదే విధానం జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చాలను అందజేశారు. అనంతపురం దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ లీడర్ వెంకట్ రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు...

# సిఎం సహాయని పేద ప్రజలకు వరం

## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి..



మాడ్గుల అక్టోబర్ 13 (నిజం చెపుతాం): సీఎం సహాయ నిధి పేద ప్రజలకు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలో వైద్యం చేయించుకోవడానికి ఆసరాగా ఉపయోగపడుతుందని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని కొండల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన రావిరాల యశోద,అన్నేపాక శ్రీనివాస్, దేరంగుల అలివేలు అనారోగ్యంతో బాధపడుతు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రావిరాల యశోదకు 60,000/ రూపాయలు,అన్నే పాక శ్రీనివాస్ కు 18,000/ రూపాయలు, దేరంగుల అలివేలు కు 22,500/ రూపాయలు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి నివాసంలో బాధితులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె )రాములు, పల్లె జంగయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యుడు జడల యాదయ్య,కుందేలు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో ఘనంగా దసరా వేడుకలు వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 ( నిజం చెపుతాం ) : - శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు. రావణ దహనం: ఆకట్టుకున్న బాణసంచా. భారీగా తరలివచ్చిన ప్రజలు విజయదశమి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జమ్మికొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. రావణ దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడిని దహనం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం %వీ×+% లోని ఎల్లమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ విచ్చేసి యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఊరురా ఘనంగా దసరా వేడుకలు





చేవెళ్ల, అక్టోబర్ 13 (నిజం చెపుతాం న్యూస్) : చేవెళ్ల మండల వ్యాప్తంగా దసరా వేడుకలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సవాల నడుమ దసరా వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి, మహిళలు, పిల్లలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడి పాడారు. జానపద పాటలు, బతుకమ్మ పాటలకు స్థానికులు చప్పట్లతో నృత్యాలు చేశారు. మండల కేంద్రంతోపాటు కొన్ని గ్రామాల్లో తొమ్మి రోజుల పాటు వివిధ అలంకారాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు శమీ పూజ ఆయుధ పూజ, వాహనాలకు పూజలు నిర్వహించారు. ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని ఆత్మీయ ఆలింగానాలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర, నిమజ్జనం....

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో దుర్గామాతను ప్రతిష్ఠించగా శనివారం అమ్మవారి నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. డీజే పాటలతో, యువతీ యువకుల నృత్యాలతో, చిన్నారుల కోలాటాలతో పురవీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

## - బస్టాండుకు బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి.
## - స్టేషన్ బోనకల్ ను ప్రత్యేక పంచాయతీ చేయాలి.
## - పలు సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క వినతిపత్రం.



బోనకల్ : అక్టోబర్ 13 నిజం చెపుతాం ప్రతిపక్ష రాజకీయ నాయకుల సలహాలు సూచనలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. అభివృద్ధి కోసం అన్ని పార్టీలను కలుపుకుంటూ వారి సలహాలను సూచనలను తీసుకుంటామని ఇంకోసారి రుజువు చేశారు. మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న మదిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ను శనివారం బోనకల్ మండల తెలుగుదేశం నాయకులు కలసి పలు సమస్యల పరిష్కారాల కోసం వినతి పత్రం అందించడం జరిగినది. మండల కేంద్రంలో మూడో రైల్వే లైన్ నిర్మాణం జరుగుతుందన్న ప్రజాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజల సౌకర్యార్థం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, గత కొన్ని రోజులుగా బస్టాండ్ కు బస్సులు రావడం లేదని బస్టాండ్ కి బస్సులు వచ్చేలా అధికారులను ఆదేశించాలని , రావినూతల గ్రామంలోని వాగు వద్ద నుండి రైల్వే గేటు వద్ద ఉన్న ట్యాంకు వరకు ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ ను నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, రావినూతల 11, 12వ వార్డు బోనకలు 11, 12 వార్డులను కలిపి స్టేషన్ బోనకల్ గా నూతన పంచాయతీ ని ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్కకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. వినతి పత్రాలను పరిశీలించిన భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సాదినేని హనుమంతరావు,జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్,ఐటిడిపి నాయకులు షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

## - గంధం వంశీ



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)టిఆర్ఎస్ పార్టీ నుంచి యువ నాయకుడు గంధం వంశీ కృష్ణ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి యువత రాజీనామా. కడవంచి సాయికుమార్,ఎండి అస్సన్, రాజేందర్ చారి, కురుమూర్తి వెంకటేష్ చిరంజీవి,శివ, దేవరాజ్,శివ,భాస్కర్,శ్రీకాంత్ వెంకటేష్ నరసింహ,మిగతా యువత రాజీనామా చేశారు. అధికార పార్టీలో ఉండి ప్రజలకు సేవ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది కావున ప్రతి ఒక్కరూ యువత ఆదరిస్తారని మీ అందరి సమక్షంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

# ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు



మహేశ్వరం, అక్టోబర్ 13 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీర్పేట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆమెను కలిసి ఘనంగా దసరా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఆనందం, శివగంగ దేవాలయ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్ , పి ఏ సి ఎస్ డైరెక్టర్ కడ మోని ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దు కృష్ణ యాదవ్, నాయకులు మునగపాటి నవీన్, బాలరాజు, యాదగిరి, లింగం, శ్రీశైలం, శ్రీనివాస్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన టిఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ నాయకులు



మహేశ్వరం, అక్టోబర్ 13 నిజం, న్యూస్ ప్రతినిధి: దసరా పర్వదిన సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తుక్కుగూడ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీర్పేటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు దసరా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రెడ్డి గళ్ళ సుమన్, యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు, వెంకటరాజి రెడ్డి, నర్సింగ్ గౌడ్, టీవీ5 రిపోర్టర్ బుసన్న గారి సుమన్ ,పబ్బతి శివకుమార్ ,గోవర్ధన్ ,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మహేశ్వరం అక్టోబర్ 13 నిజం న్యూస్ ప్రతినిధి : హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామానికి చెందిన తుమ్మల మనీష్ (18) నగరంలోని ఆటోమొబైల్ షాప్ లో హెల్పర్ గా పనిచేస్తున్నారు. తన సోదరిని దసరా పండుగ సందర్భంగా సొంత ఊరిలో వదిలిపెట్టి తిరుగు ప్రయాణంలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలూరు గేటు సమీపంలోకి రాగానే తన వాహనంలో పెట్రోల్ అయిపోవడంతో తన వాహనాన్ని పక్కన ఆపి పెట్రోల్ డబ్బా కోసం కందుకూరు వైపు నడుచుకుంటూ వెతుకుతుండగా ఇంతలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది . స్థానికులు మహేశ్వరం పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ యువకుడిని మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడిని పరీక్షించిన డాక్టర్లు మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాన్సువాడ నియోజకవర్గం లోమీడియా సమావేశం నిర్వహించి పోచారం కి సవాల్ విసిరిన ఏనుగు



మొన్న జరిగినటువంటి వర్ని మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ షట్కర్ గారి ముందు పోచారం శ్రీనివాస్ రెడ్డి తో ఏనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గంలో కాలు వేయద్దు వేలు వేయద్దు అని చెప్పిన మాటలు అవాస్తవమని మీరు దేవుని మీద ప్రమాణం చేసి దేవుణ్ణి మోసం చేసిన వ్యక్తి మీరు మీరు నమ్మే తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మీరు చెప్పే మాటలు అవాస్తవమని నేను పచ్చిబట్టలతో దేవుని గుడికి వస్తాను మీరు కూడా రావాలి ఎప్పుడు రమ్మంటారో మీరే డేట్ ఫిక్స్ చేయండి అని మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ ఏనుగు రవీందర్ రెడ్డి పోచారం శ్రీనివాస్ రెడ్డి కి సవాల్ విసరడం జరిగింది. ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళనని కార్యకర్తలకు నాయకులకు తెలిపారు బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు ఈ సమావేశంలో మండల అధ్యక్షులు మంత్రి గణేష్ ఎలమంచిలి శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ ఎన్డీసీసీబీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి మాసాని శ్రీనివాస్ రెడ్డి మస్త సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గాదె సత్యం నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు నందు పటేల్ మాజీ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు